ప్రగతి ప్రదాతకు స్వాగతం


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

ప్రగతి ప్రదాతకు స్వాగతం


సంపుటి : 23 | సంచిక : 274 | ది. 8-1-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# ప్రగతి ప్రదాతకు స్వాగతం

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఇంధన, రైల్వే, రోడ్లు, ఔషధ & పారిశ్రామిక రంగాలకు సంబంధించి **రూ. 2 లక్షల కోట్లకు పైగా** విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు & జాతికి అంకితం చేస్తున్న కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈరోజు విశాఖకు విచ్చేస్తున్న...

## గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి

### ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి తరపున స్వాగతం!... సుస్వాగతం!!

### శంకుస్థాపన ప్రాజెక్టులు - అంచనా వ్యయం



పూడిమడక దగ్గర NTPC గ్రీన్ హైడ్రోజన్ హబ్
రూ. 1,85,000 కోట్లు


విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణం - రూ. 149 కోట్లు


రోడ్ల నిర్మాణం/విస్తరణ (10 ప్రాజెక్టులు)
రూ. 4,593 కోట్లు


కృష్ణపట్నం పారిశ్రామిక పార్క్
రూ. 2,139 కోట్లు

### ప్రారంభోత్సవం/జాతికి అంకితం


6 రైల్వే ప్రాజెక్టులు
రూ. 6,028 కోట్లు


నక్కపల్లి దగ్గర బల్క్ డ్రగ్ పార్క్
రూ. 1,877 కోట్లు


234.28 కి.మీ.ల రోడ్లు (7 ప్రాజెక్టులు)
రూ. 3,044 కోట్లు



323 కి.మీ.ల - 3 రైల్వే లైన్లు (2 రాయలసీమ ప్రాజెక్టులు)
రూ. 5,718 కోట్లు

**సాయంత్రం 4:45 గంటలకు**
విశాఖపట్నంలోని వేంకటాద్రి వంటిల్లు రెస్టారెంట్ నుండి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వరకు **రోడ్ షో**

**సాయంత్రం 5:30 గంటలకు**
ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో **భారీ బహిరంగ సభ**



## ప్రగతి బాటలో కలిసి నడుద్దాం... స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను చేరుకుందాం




వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 274 | ది. 8-1-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నా

## 2వ రోజు కుప్పం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- ప్రజలందరికీ న్యాయం చేయడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత
- పార్టీ కోసం సేవ చేసిన వారికి నామినేటెడ్ పదవులతో న్యాయం చేస్తా
- ప్రజలకు సుపరిపాలన అందించడం కోసమే "జన నాయకుడు" పోర్టల్
- మరో పార్టీ సింబల్ తెలియని నియోజకవర్గం కుప్పం
- మారుమూల ప్రాంతమైన కుప్పాన్ని దేశానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



**కుప్పం,జనవరి 7 (వార్తాప్రభ) :** గత ఐదేళ్లలో ధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నానని, ఓట్లేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యంగా జన నాయకుడు పోర్టల్ ను రూపొందించామని, మొదటి కుప్పంలో దీన్ని అమలు చేసి ఆపై రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....కుప్పం ప్రజల రుణం నేను తీర్చుకోలేను. నన్ను 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. మారుమూల ప్రాంతమైన కుప్పం నియోజకవర్గంలో మరో పార్టీ జెండా ఎగరలేదు. రాబోయే ఐదేళ్లలో కుప్పాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్వర్ణ కుప్పం విజన్ -2029కి రూపకల్పన చేశాము. ఇప్పుడు కుప్పం ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయడం కోసం జన నాయకుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము.

**నాపై మూడు బాధ్యతలున్నాయి..** నేను పార్టీ అధ్యక్షుడిని. కుప్పం ఎమ్మెల్యేని. రాష్ట్ర ముఖ్యమంత్రిని. నాపై మూడు రకాల బాధ్యతలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో టీడీపీ కార్యకర్తలు మేమిచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లేయించారు. పార్టీ అధ్యక్షుడిగా ఆ హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అలాగే కుప్పం ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజల బాగోగులు నేను చూసుకోవాలి. స్థానికులు వారి సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చేందుకు వీలుగా జన నాయకుడు పోర్టల్ తీసుకొచ్చాం. ఇక్కడ నా పిఏ, కడా అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు. నేను ఎమ్మెల్యేగా చేయాల్సిన బాధ్యతలను వారు నాకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటారు. తద్వారా బాధితుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాను. ఇక ప్రభుత్వ సమస్యలన్నీ పి.జి.ఆర్.ఎస్.కు వెళతాయి. గ్రీవెన్స్ , భూ సమస్యలు, సీఎంఆర్ ఎఫ్ వంటివి ప్రభుత్వం చూస్తుంది.

**టీడీపీ కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్ గా తయారుచేస్తాం..** పార్టీని తమ భుజాలపై మోస్తున్న కార్యకర్తలను ఎంటర్ ప్రెన్యూర్లు గా తయారుచేస్తాం. టీడీపీ సభ్యత్వాలు కోటికి చేరువగా రావడం సంతోషాన్నిస్తోంది. టీడీపీకి కార్యకర్తలే బలం. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలబడ్డ కార్యర్తలను కుటుంబసభ్యుల్లా చూసుకుంటున్నాము. ప్రతి కార్యకర్తకు రూ. 5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నాము.వారి పిల్లల చదువులు, ఉద్యోగ, ఉపాధికి ఆర్థిక చేయూత అందిస్తున్నాము. పార్టీకి సేవ చేసిన వారందరికీ న్యాయం చేస్తాము. పార్టీ కార్యకర్తలకు ఆమోదయోగ్యమైన వారికే పదవులు ఇస్తాము.

**వ్యవస్థలను నాశనం చేసి పోయారు..** గత పాలకులు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. అప్పులకుప్పగా రాష్ట్రాన్ని మార్చేశారు. అరాచక పాలనను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధించారు. జైలు పాల్జేశారు. చివరకు మీడియా ప్రతినిధులపైనా కేసులు పెట్టారు. ఒక ఆర్డర్ తెచ్చి మీడియాపై కేసులు ఎత్తివేస్తాము. భూముల దస్త్రాలన్నింటినీ తారుమారు చేసిన ఘనలు వైసీపీ నేతలు. భూములను కబ్జా చేసేశారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ దస్త్రాలన్నింటినీ సరిదిద్దుతున్నాం. యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకొస్తున్నాము.

# 8న ప్రధాని మోడి విశాఖపట్నం పర్యటన..

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు:: సిఎస్



**అమరావతి,జనవరి 7 (వార్తాప్రభ) :** ఈనెల 8వ తేదీ బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విశాఖపట్నం రానుండగా అందుకు సంబంధించి కట్టుదుట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం మరోసారి రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వీడియో సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నిటినీ మంగళవారం రాత్రికి పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఏచిన్న పొరపాటుకు ఆస్కారం లేని రీతిలో కట్టుదుట్టమైన పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.విశాఖపట్నం పర్యటన లో భాగంగా ప్రధానమంత్రి వర్చువల్ గా సుమారు 20 వరకూ వివిధ ప్రారంభోత్సవాలు, శంఖు స్థాపనలను చేయనున్నారని కావున సంబంధిత శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబం ధించిన ఏర్పాట్లన్నిటినీ పటిష్టంగా నిర్వహించాలని సిఎస్ ఆదేశించారు. 8వ తేదీ బుధవారం సాయంత్రం 4.15 గం.లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విమానంలో విశాఖపట్నం చేరుకుని సా.4.45 గం.ల నుండి 5.30 గం.ల వరకూ రోడ్డు షోలో పాల్గొంటారని సిఎస్ విజయానంద్ వెల్లడించారు.అనంతరం సా.5.30 గం.ల నుండి 6.45 గం.ల వరకూ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళశాల మైదానం సభా వేదిక వద్ద నుండి వర్చువల్ గా పలు శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసి సభలో మాట్లాడతారని తెలిపారు. తదుపరి సాయంత్రం 6.50 గం.లకు సభా వేదిక నుండి బయలుదేరి విశాఖ విమానాశ్రయానికి చేరుకుని రాత్రి 7.15 గం.ల విశాఖ నుండి విమానంలో భువనేశ్వర్ బయలుదేరి వెళతారని సిఎస్ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి విశాఖలో సుమారు 3 గం.ల పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని ముఖ్యంగా వెంకటాద్రి వంటిళ్ళు రెస్టారెంట్ ప్రాంతం నుండి సుమారు కిలోమీటరు పొడవున రోడ్డు షోలో పాల్గొని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభా వేదిక వరకూ చేరుకుంటారని సిఎస్ విజయానంద్ తెలిపారు.అక్కడ నుండే వర్చువల్ గా విశాఖపట్నం రైల్వే జోన్ ప్రధాన కేంద్రం సహా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్,నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు,కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్,గుంటూరు-బీబినగర్,గుత్తి-పెండేకల్లు రైల్వే లైన్ల డబులింగ్ వంటి పనులకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారని తెలిపారు.అదే విధంగా 16వ నంబరు జాతీయ రహదారిలో చిలకలూరిపేట 6లైన్ల బైపాస్ ను జాతికి అంకితం చేయడం తోపాటు పలు జాతీయ రహదార్లు,రైల్వే లైన్లను వర్చువల్ గా ప్రధాని ప్రారంభిండం జరుగుతుందని సిఎస్ విజయానంద్ వెల్లడించారు. ప్రధాని పర్యటనలో భాగంగా రోడ్డు షోలో పాల్గొనేందుకు పెద్దఎత్తున వచ్చే ప్రజలు,ప్రజా ప్రతినిధులు రానున్నందున వారి వాహనాల పార్కింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని విశాఖ జిల్లా కలక్టర్,పోలీస్ కమీషనర్,మున్సిపల్ కమీషనర్ తదితర అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.సాయంత్రం వేళలో ప్రధాని పర్యటన జరగనున్నందున రోడ్డు షో, సభా వేదిక,వివిధ పార్కింగ్ స్థలాల్లో తగిన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ సరఫరాలో ఎక్కడా అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సభా వేదిక,పార్కింగ్ ప్రాంతాల్లో తాగునీరు,తాత్కాలిక మరుగుదొడ్లు,ఇతర సౌకర్యాలను కల్పించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు.ప్రధాని పర్యటనకు విశాఖపట్నం సహా పరిసర అనకాపల్లి,విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల నుండి ప్రజలను బస్సులు,ఇతర వాహనాల్లో తరలించనున్నందున వారిని సురక్షితంగా తీసుకువచ్చి తిరిగి వారి గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలక్టర్లు,ఎస్పిలను సిఎస్ ఆదేశించారు.సమావేశానికి వచ్చే వారికి తాగునీరు, అల్పాహారం,భోజన వసతి వంటి ఏర్పాట్లలో ఎటువంటి విమర్శలకు తావీయకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విశాఖ జిల్లా కలక్టర్ సహా పరిసర జిల్లాల కలక్టర్లను ఆదేశించారు. వాహనాల ట్రాఫిక్,పార్కింగ్ వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని డిజిపి,విశాఖ పోలీస్ కమీషనర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

# ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం

- రూ.92 కోట్లతో కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి
- మదర్ డైరీ, శ్రీజ మహిళా మిల్క్ సంస్థ ఏర్పాటుతో 8 వేలమందికి ఉద్యోగాలు
- టాటా సంస్థ సహకారంతో మెరుగైన వైద్య సేవలు
- 40 ఏళ్లుగా అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పమే ప్రయోగశాల
- కుప్పం సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం





**కుప్పం,జనవరి 7 (వార్తాప్రభ) :** 'నన్ను గుండెల్లో పెట్టుకుని ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకునేందుకే స్వర్ణకుప్పం విజన్ -2029 డాక్యుమెంట్ రూపొందించా. పేదరిక నిర్మూలన, పరిశ్రమలు, ఉద్యోగ కల్పన, నైపుణ్య శిక్షణా కేంద్రాలు, అందరికీ విద్య వంటి 10 అంశాలకు విజన్ డాక్యుమెంటులో ప్రాధాన్యత ఇచ్చాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పం రెండోరోజు పర్యటనలో మదర్ డెయిరీ, కడా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడారు.

**కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92 కోట్లు..** 2047 నాటికి దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పం తయారుకావాలి. మరో మూడు నెలల్లో కుప్పానికి వస్తాను. కడా ఆధ్వర్యంలో కుప్పంలో చేపట్టే అభివృద్ధి పనులను నేను స్వయంగా పర్యవేక్షిస్తాను. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.92.22 కోట్లు మంజూరు చేశాము. అందులో రూ. 22 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేస్తాము. గత ఐదేళ్లు ఈ ప్రాంగణాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. రూ.20 కోట్ల వ్యయంతో కుప్పంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తాం. రూ.10 కోట్ల వ్యయంతో కుప్పంలో 10 జంక్షన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన రహదారులను సుందరీకరిస్తాము. విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.3 కోట్లు మంజూరు చేశాం. రూ.19 కోట్ల వ్యయంతో పార్కులను అభివృద్ధి చేయబోతున్నాము. కుప్పం నియజకవర్గంలో గుంతల రోడ్లు కనపడకూడదు. రహదారుల అభివృద్ధి, మరమ్మతుల కోసం రూ. 34.27 కోట్లు మంజూరు చేశాం. శాంతిపురం పరిధిలో మదర్ డెయిరీకి 41 ఎకరాల 21 సెంట్లు ఇచ్చాము. రూ. 105 కోట్ల వ్యయంతో రాబోతున్న ఈ డెయిరీ వల్ల 4 వేలమందికి ఉద్యోగాలు వస్తాయి. అలాగే శ్రీజ మహిళా మిల్క్ సంస్థ ఏర్పాటుతో మరో 4 వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. కుప్పం పరిధిలో రూ.22 కోట్ల వ్యయంతో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశాం. డ్వాక్రా ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాను. ఇప్పుడు కుప్పం నియోజకవర్గంలో అలీప్ సంస్థ సహకారంతో మహిళలకు పలు ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తారు.

**టాటా సహకారంతో మెరుగైన వైద్య సేవలు..** కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సమర్థవంతంగా పనిచేస్తున్న కడా అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. కుప్పాన్ని టూరిజం హబ్ గా మారుస్తా. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందులో భాగంగా గన్నవరం ఎయిర్ పోర్టును కూచిపూడి నృత్యం థీమ్‌తో ఆధునీకరిస్తున్నాము. కుప్పం ప్రజలు కాలుష్యానికి దూరంగా ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాను. ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు రాబోతున్నాయి.

# సంక్రాంతి రద్దీ.. 7,200 ప్రత్యేక బస్సులు : ఏపీఎస్ఆర్టీసీ

**అమరావతి,జనవరి 7 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండగ దృష్ట్యా అదనపు బస్సులు నడపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) నిర్ణయించింది. తెలంగాణ సహా ఇతర రాష్ట్రాలకు బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ ఎండీ ప్రకటించారు. జనవరి 8 నుంచి మొదలు 13 వరకూ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి పలుచోట్లకు 2,153 బస్సులు, బెంగళూరు నుంచి 375, విజయవాడ నుంచి 300 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు. తిరుగు ప్రయాణానికి ఈ నెల 16 నుంచి 20 వరకు 3,200 ప్రత్యేక బస్సులను నడపనున్నామని ఎండీ పేర్కొన్నారు. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలుండవని, సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తామన్నారు. ఒకేసారి రెండు వైపులా టికెట్లు బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# పెన్షనర్ల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తాం

- పెన్షనర్ల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది
- పెన్షనర్ల స్ఫూర్తితో అడుగులు ముందుకేస్తాం
- ఏపీఎన్జీజీవో నేతలు కేవీ శివారెడ్డి, ఎ. విద్యాసాగర్





**విజయవాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ కార్మిక వర్గాలు, పెన్షనర్లు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను చక్కదిద్దేందుకు ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర సంఘం చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహిస్తుందని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అలపర్తి విద్యాసాగర్ కు ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గాంధీనగర్ లోని ఎన్జీవో హోమ్ నందు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో కేవీ శివారెడ్డి మాట్లాడుతూ విద్యాసాగర్ వంటి వ్యక్తులు రాష్ట్రస్థాయి పదవులలో ఉండటం ఏపీఎన్జీజీవోలో ఉన్న ప్రతిఒక్కరికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇటీవల తాము ప్రభుత్వ పెద్దలను కలిసిన సమయంలో ఉద్యోగ కార్మిక పెన్షనర్లు, ఉపాధ్యాయుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ముఖ్యమైన సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. పెన్షనర్ల ప్రధాన డిమాండ్ అయిన అడిషనల్ క్వాంటం విధానాన్ని అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టడం జరిగిందని.. అయితే గత ప్రభుత్వం దాన్ని పట్టించుకోలేదని, ఇప్పుడు మళ్లీ సీఎంగా చంద్రబాబు నాయుడు వచ్చిన నేపథ్యంలో ఈ సమస్య త్వరలో పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మాన గ్రహీత అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎంతో విలువైన కాలాన్ని మూడు దశాబ్దాల పైబడి ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో సేవలు అందించి పదవి విరమణ పొందిన పెన్షనర్ల ఆకాంక్షలు నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. తమ ఇంట్లో కూడా పెన్షనర్లు ఉన్నారన్నారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పెన్షనర్ల సంఘం నాయకుల కంటే ముందే తన ఇంట్లో ఉన్నవారే తమను ప్రశ్నిస్తారని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా ఉద్యోగులతో పాటు పెన్షనర్లు కూడా నరకయాతన అనుభవించారని గుర్తు చేశారు. ప్రధానంగా గత ప్రభుత్వంలో తగ్గించిన క్వాంటం పెన్షన్ అంశంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు మంత్రులు, అధికారుల దృష్టికి ఇప్పటికే తీసుకు వెళ్ళామన్నారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రభుత్వ పెద్దలు కొంత సమయం అడిగారని వివరించారు. తాము కూడా తమ సమస్యలన్నీ ఒకేసారి పరిష్కరించమని ప్రభుత్వాన్ని కోరబోవడం లేదన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన డీఏ, హెల్త్ కార్డు, ఏపీజిఎల్ఐ, జీపీఎఫ్ వంటి అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలను కోరినట్లు వివరించారు. తాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయ్యేందుకు రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి ప్రధాన భూమిక పోషించారన్నారు.

# కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య
- వార్తాప్రభ క్యాలెండర్ ఆవిష్కరించిన సౌమ్య



**నందిగామ,జనవరి 7 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారికి అన్ని విధాల అండగా ఉంటామని ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం ప్రముఖ దినపత్రిక వార్తాప్రభ" నూతన సంవత్సర క్యాలెండర్ ను సౌమ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి అనేది బాధ్యతతో కూడిన వృత్తి అని, ప్రతి ఒక్క జర్నలిస్ట్ నిబద్ధతతో పనిచేసి సమాజ శ్రేయస్సు కోసం తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ప్రశ్నించడం, ప్రజల పక్షంగా వార్తా ప్రభ దినపత్రిక వార్తలు ప్రచురించడం అభినందనీయమని తెలిపారు.కూటమి ప్రభుత్వం జర్నలిస్ట్ ల సంక్షేమానికి కట్టుబడి ఉందని,వారికి అండగా నిలుస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో చందర్లపాడు మాజీ జడ్పిటిసి సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వైయస్ బాబు, షేక్ ఖాజ, ఏవన్ శ్రీనివాసరావు, విలేకరులు షేక్ ఇమామ్ జానీ,తోట ప్రసాద్,రహీం తదితరులు పాల్గొన్నారు.

# సన్నవడ్ల బోనస్ కు రూ.1100 కోట్లు: మంత్రి శ్రీధర్ బాబు



**మంథని (పెద్దపల్లి జిల్లా),జనవరి 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సంతోషంగా ఉన్నారని, రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ అందించడంతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయాన్ని 12 వేలకు పెంచుతున్నామని తెలిపారు. సన్న వడ్లకు బోనస్ రూపంలో అందించేందుకు తమ ప్రభుత్వం అందించేందుకు రూ.1100 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఇందులో రూ.800 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు చెప్పారు. మంగళవారం నాడు ఆయన మంథనిలో రూ.24 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటొకటిగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి గ్రామ పంచాయతీలో రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, పెట్టుబడి సహాయం, రైతులు వివరాలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కేబుల్ ఛానల్, సోషల్ మీడియా ద్వారా మీడియా ద్వారా ప్రచారం చేయాలని పార్టీ క్యాడర్ ను కోరారు. అనంతరం మంత్రి 'ఆలింకో' సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపికైన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ రాజయ్య , ఈఈ సంపత్ , ఏ. ఈ. మౌనిక , సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దస్తావేజు పోయినది

విజయవాడ టౌన్, వించిపేట, నైజాంగేటు సెంటర్, డోరు నెం.8-33-13రు కాపురస్తుడు షేక్ ఖాదర్ వలి గారి కుమారుడు షేక్ ఇమామ్ అనే నేను వించిపేట నుండి కృష్ణలంకకు వెళుచుండగా మార్గమధ్యంలో విజయవాడ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో నెం.4277/1961రుగా రిజిస్ట్రీ కాబడిన లింకు ఒరిజినల్ విక్రయ దస్తావేజు జారీ పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడ కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.8328001108

# ఎడిటోరియల్

## కొత్తది కాని హెచ్ఎంపీవీ ఏమిటి? దాని గురించి మనకెంత తెలుసు?

కొవిడ్ నుంచి బయటకు వచ్చి మూడేళ్లు అవుతుందేమో. 2020 ప్రారంభంలో ఇప్పటిలానే కొవిడ్ గురించి వార్తలు రావటం.. మూడు నెలలకే లాక్ డౌన్ పెట్టే పరిస్థితి ఎదురు కావటం తెలిసిందే. దానికి వ్యాక్సిన్ వచ్చి.. సాదారణ పరిస్థితులు చోటు చేసుకునేసరికి 2022 వచ్చింది. రెండేళ్లు గడిచి.. మళ్లీ సాధారణ పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న వేళ.. చైనాలో హెచ్ఎంపీ (హ్యూమన్ మెటాన్యుమో) వైరస్ ఒకటి కొత్తగా వచ్చి.. దీంతో డ్రాగన్ దేశం కిందామీదా పడుతుందన్న వార్తలు రావటంతో ప్రపంచం ఒక్కసారిగా ఉలిక్కిపడిన పరిస్థితి. ఇదిలా ఉంటే.. సోమవారం మన దేశంలోనూ ఐదు కేసులు నమోదైనట్లుగా వార్తలు రావటంతో.. కొవిడ్ 19 పరిస్థితులు తిరిగి వస్తాయా? అన్న ఆందోళన ఎక్కువ అవుతోంది. అదే సమయంలో స్టాక్ మార్కెట్ తీవ్రంగా ప్రభావితం కావటం.. దేశ ప్రజల్లో పెరుగుతున్న ఆందోళనను గుర్తించిన కేంద్ర ఆరోగ్య మంత్రి నడ్డా రంగంలోకి దిగి.. ఇదేమీ కొత్త వైరస్ కాదని.. 2001 నుంచి ఈ వైరస్ వచ్చినట్లుగా చెప్పటంతో ఊపిరి పీల్చుకున్న పరిస్థితి. ఇదేమీ అంత ప్రమాదకరమైనది కాదని.. కాకుంటే ఐదేళ్ల లోపు పిల్లలు.. 65 ఏళ్లు పైబడిన పెద్ద వయస్కుల్లో మాత్రం తీవ్ర చిక్కులు తెచ్చి పెడుతుందని.. తగిన జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందన్న మాట వినిపిస్తోంది. ఇలాంటి వేళ.. అనవసర ఆందోళనకు గురి కాకుండా.. దీని గురించి అవగాహన పెంచుకోవటంతో పాటు.. ఎలాంటి జాగ్రత్తలు అవసరం?.. ఒకవేళ ఎవరైనా దీని బారిన పడితే ఏమేం చేయాలన్న విషయంపై ప్రాథమిక సమాచారం అవసరవుతుంది. ఈ వివరాలు అందుకు సాయం చేయొచ్చు. ఈ వైరస్ ను 24 ఏళ్ల క్రితం గుర్తించారు. 2001 లో నెదర్లాండ్స్ లో దీన్ని గుర్తించారు. మామూలు జలుబు మాదిరే హెచ్ఎంపీవీ కూడా దిగువ.. పై శ్వాసకోశ ఇన్ ఫెక్షన్లకు దారి తీస్తుంది. ఇది రెస్పిరేటరీ సిన్ సిషియల్ వైరస్ లాంటి వాటి కోవకు చెందింది. ఏడాదిలో ఎప్పుడైనా ఇది సోకే వీలుంది. చలికాలం.. వసంతకాలం ఆరంభంలో దీని జోరు ఎక్కువ. దీని కారణంగా కొందరిలో న్యూమోనియాకు దారి తీస్తుంది. ఆస్థమా.. సీవోపీడీ వంటి జబ్బులను పెంచొచ్చు. చాలామందికి ఐదేళ్ల లోపు ఇది తొలిసారి సోకుతుంది. ఆ తర్వాత ఎప్పుడైనా మళ్లీ వచ్చినా లక్షణాలు మామూలుగా ఉంటాయి. పిల్లల్లో వచ్చే శ్వాసకోశ ఇన్ ఫెక్షన్లలో 10-12 శాతం హెచ్ఎంపీవీయే కారణంగా చెబుతారు. చాలామందిలో పెద్దగా ఇబ్బంది పెట్టకుండానే తగ్గుతుంది. ఐదు నుంచి పదహారు శాతం పిల్లల్లో మాత్రం న్యూమోనియా లాంటి దిగువ శ్వాసకోశ ఇన్ ఫెక్షన్లకు దారి తీయొచ్చు. కొవిడ్ కు హెచ్ఎంపీవీకి మధ్య ఉన్న పెద్ద తేడా ఏంటే.. ఇది కొత్తది కాకపోవటం. కొవిడ్ 19 కొత్త వైరస్ కావటం.. దాన్ని ఎదుర్కోవటానికి మన శరీరంలో యాంటీబాడీలు లేవు. దీంతో.. తీవ్ర ప్రభావాన్ని చూపింది. దీన్ని మనం ఎదుర్కొనే నిరోధకశక్తి సంతరించుకోవటం వల్ల.. అప్పట్లో భారీగా భయపెట్టిన కొవిడ్ ఇప్పుడు మామూలు జలుబుగా మారింది. హెచ్ఎంపీవీ ఇరవైనాలుగేళ్లుగా ఉండటం వల్ల చాలామందిలో దీన్ని ఎదుర్కొనే యాంటీబాడీలు ఉంటాయి. కాబట్టి.. దీని గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదు. ఇది కొవిడ్ అంత తీవ్రమైన వైరస్ కూడా కాదు. రక్తనాళాల్ని దెబ్బ తీయటం.. రక్తం గడ్డలు ఏర్పడేలా చేయటం లాంటి ప్రమాదకర పరిస్థితులకు దారి తీయదు. దీనికి ప్రత్యేక చికిత్స ఏమీ లేదు.

## జర్నలిస్టులు నిబద్ధతతో పని చేయాలి

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య
- ఇబ్రహీంపట్నం లో వార్తాప్రభ క్యాలెండర్ ఆవిష్కరించిన జంపాల



**ఇబ్రహీంపట్నం జనవరి 07(వార్తా ప్రభ ప్రతినిధి):-**ఇబ్రహీంపట్నం లో ప్రముఖ దినపత్రిక వార్తాప్రభ నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి అనేది బాధ్యతతో కూడిన వృత్తి అని, ప్రతి ఒక్క జర్నలిస్ట్ నిబద్ధతతో పనిచేసి సమాజ శ్రేయస్సు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ప్రశ్నించడం, ప్రజల పక్షంగా వార్తా ప్రభ దినపత్రిక వార్తలు ప్రచురించడం అభినందనీయమని తెలిపారు.కూటమి ప్రభుత్వం జర్నలిస్ట్ ల సంక్షేమానికి కట్టుబడి ఉందని,వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలి టిడిపి అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాస్, టిడిపి పార్టీ నాయకులు విఘ్నేశ్వరరావు, లంకె గోవిందరాజులు, మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్, కొండపల్లి ఐటీడీపీ అధ్యక్షుడు కోట్ల రాజు, వార్తా ప్రభ ఇబ్రహీంపట్నం రిపోర్టర్ హాఫీజ్ ఖాద్రీ,స్థానిక జర్నలిస్టులు బాషా, దేవిడ్,తదితరులు పాల్గొన్నారు.

## మహా ఘనుడు దేవుడు

దైవాన్ని నమ్మితే
ఎన్నడూ చెడిపోడు
ముంగిట ప్రణమిల్లితే
కరుణించే దేవుడు
మనసులోని శంకలు
పాడుచేయు బ్రతుకులు
నమ్మిక బహు గొప్పది
కల్గియున్న మంచిది
దేవునితో ఆటలు
తగలబెట్టు నిప్పులు
కాదు కాదు క్షేమము
అదే పెను ప్రమాదము
సృష్టిలోన దైవము
కాంతులీను దీపము
కరుణకు మారు పేరు




భక్తుని మేలు కోరు

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

## ఎన్టీఆర్ జిల్లా శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షుడిగా బలివాడ శివకుమార్ పట్నాయక్ నియామకం

- సంఘు పెద్దలకు నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయను
- శిష్ట కరణం జాతి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా...
- బలివాడ శివకుమార్ పట్నాయక్ శిష్ట కరణం జాతికి హామీ





**విజయవాడ పశ్చిమ జనవరి 7 (వార్తా ప్రభ ప్రతినిధి):** శిష్ట కరణం జాతి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని,సంఘు పెద్దలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని ఎన్టీఆర్ జిల్లా శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షుడిగా బలివాడ శివకుమార్ పట్నాయక్ నియమితులైన సందర్భంగా శివకుమార్ పట్నాయక్ శిష్ట కరణం జాతికి హామీ ఇచ్చారు. విజయవాడలో సరస్వతీ ప్లాజా లో సోమవారం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రచార కార్యదర్శి సదాశివుని లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలోసంఘ గౌరవాధ్యక్షుడిగా వినం సుబ్బారావు, అధ్యక్షుడిగా బలివాడ శివకుమార్ పట్నాయక్ నియమించారు. ప్రధాన కార్యదర్శిగా కాగాపు విజయ్ కుమార్, కోశాధికారి పట్నాయక్ ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బలివాడ నరేంద్రబాబు, బలివాడ మల్లేశ్వరరావు,అల్లిన చక్రధర్ (చక్రి), నందివాడ గోపీ, కార్యనిర్వాహక కార్యదర్శి కొంపల్లి సంతోషిని, కార్యదర్శులుగా శేఖర్, మహంతి సతీష్, బెవర కృష్ణ వేణి నియమితులయ్యారు. కంటిమంత్రి శివకుమార్ పట్నాయక్ (యూత్ ప్రెసిడెంట్), కార్యవర్గ సభ్యులు బలివాడ రాజీవ్, కంటిమహంతి కల్పన, కంటిమహంతి దేవి, గుమ్మ సాయికుమార్, బలివాడ శ్రీను,కొంపల్లి గణపతిరావు, డొంకాడ నాని, పోచయ్యలి గణేష్ పట్నాయక్,మానాపురం రాజశేఖర్, బగ్గం రాజశేఖర్, ఓంద్రంగి సత్యనారాయణ, అడ్వజరీ కమిటీ చైర్మన్ శేఖర్ మహంతి హేమసుందర్, అడ్వైజర్ కమిటీ సభ్యులు రఘుపాత్రుని మల్లేశ్వరరావు, మురళికృష్ణ, గోవిందరాజులు,గండ్రెడ్డి తిరుపతిరావు, పట్నాయకుని రాధాకృష్ణ, కుప్పిలి శ్రీనివాసరావు, జగ్గుమంతి గణేష్ పట్నాయక్, జనరల్ సెక్రెటరీ కాగాపు విజయ్ కుమార్లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన బలివాడ శివకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ తొలుత తనకు ఇంతటి భాద్యతలు అప్పగించిన సంఘు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తామంతా టీమ్ వర్క్ చేసి శిష్ట కరణం జాతికి ,సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు.

## ప్రజలకు కొత్త పార్కుల ద్వారా మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఖాళీ స్థలాలను గుర్తించండి

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఖాళీ స్థలలలో పార్కులు అభివృద్ధి చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం నగరంలో ఉన్న అన్ని పార్కులో ఉన్న మరమతులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఏ పి ఐ ఐ సీ కాలనీ, ఆచార్య రంగా రోడ్, గురునానక్ కాలనీ, హై టెన్షన్ రోడ్, ఆటోన గర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పర్యటించ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఖాళీ స్థలాల్లో పార్కులను అభివృద్ధి చేయాలని అధికారులతో అన్నారు. ఆచార్య రంగా నగర్ లో రోడ్డు పాడైపోవడం గమనించి త్వరితగతిన రోడ్డును మరమ్మతులు చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి.సత్యనారాయణ ను ఆదేశించారు. గురు నానక్ కాలనీ ప్రాంతంలో పర్యటించినప్పుడు డివైడర్ల మధ్య గ్రీన్ ఎక్కువగా లేకపోవడం గమనించి గ్రీనురి పెంచి, కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్ ని ఆదేశించారు. నగరంలో హరితహారాన్ని మరింత పెంచి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణంలో కల్పించాలని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి హై టెన్షన్ రోడ్ పర్యటించారు, రోడ్డు విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలను త్వరిత గతిన తీసుకోవాలని చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జి ఎస్ వి ప్రసాద్ ను ఆదేశించారు. తదుపరి ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల పరిశీలించారు. గర్బిష్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో సరైన ఎగ్జిట్ , మరియు షెడ్యూల్ పనులను త్వరితగతిన ప్రారంభించాలని సూపర్ అండి ఇంజనీర్ ప్రాజెక్ట్స్ పి సత్య కుమారి ని ఆదేశించారు. మానడు రోడ్డు వద్ద గల డ్రైన్ లను త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం ని ఆదేశించారు.

## లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ పోస్టర్ ఆవిష్కరించిన టిడిపి, బిజెపి, జనసేన నాయకులు






**కనిగిరి జనవరి 7 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతిని జనవరి 18న ఎన్డీఏ గవర్నమెంట్ లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ పోస్టర్ ను టిడిపి, బిజెపి, జనసేన నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. పామూరు పట్టణములోని సత్యనారాయణ స్వామి గుడి దగ్గర లెజెండరీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కూటమి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు, మండల కూటమి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు యలమందల రహీముల్లా, జనసేన మండల పార్టీ అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, జనసేన నాయకులు షేక్ సందాని, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మన్నం రమణయ్య,షేక్ ఖాజా రహమతుల్లా, మొబీనా మౌలాలి, కౌలూరి ఖాజారహమతుల్లా, పందిటి హరీష్ ,ఖాదర్ భాష, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 7 (వార్తప్రభ)**పట్టణంలో ఆర్టీసీ డిపో గ్రౌండ్ నందు నూకల రవి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటును కమిటీ సభ్యులు నిర్వహించారు . కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి మొదటి మ్యాచ్?ను ప్రారంభించి క్రీడాకారులతో పరిచయం చేసుకుని కాసేపు సరదాగా క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారుఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, కళ్యాణం కృష్ణారావు, కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకటరావు,పేరం సైదేశ్వర రావు, షేక్ షాపు మరియు క్రికెట్ టోర్నమెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ప్రారంభించిన చేసిన తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 7 (వార్తప్రభ)**పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో శ్రీ వాసవి సేవా సమితి కి చెందిన నూతన సంవత్సర క్యాలెండర్ ను శ్రీరాం తాతయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల సతిష్, పేరూరి నరసింహారావు, కాకరపర్తి సోమేశ్వర రావు, యాన్నాకుల రాంబాబు, చవట రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ సభ్యులు డాక్టర్ వైవి సుబ్బారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజి మంత్రి వెలంపల్లి



**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజ్య సభ సభ్యులు, మాజి టిటిడి చైర్మన్, గుంటూరు, కృష్ణా జిల్లాల వైసిపి రిజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ వైవి సుబ్బారెడ్డిని మంగళవారం తాడేపల్లి లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించిన మాజి మంత్రి, విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి ఎమ్ డి రుహుళ్ళ , మాజి మంత్రి అంబటి రాంబాబు, జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, కర్నాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చాదర్ ను సమర్పించిన మాజి మంత్రి వెలంపల్లి



**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అజ్మీర్ లోని ఖాజా గరీబున్ నవాజ్ గంధం మహోత్సవాల సందర్భంగా స్థానిక ప్రకాశం బ్యారేజ్ సమీపంలో గల హజరత్ సయ్యద్ షా ఖాదరి హజరత్ సయ్యద్ అలీ హుస్సేన్ షా ఖాదరి దర్గా నందు నజీర్ అండ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు, అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని చాదర్ ను సమర్పించారు, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధన నిర్వహించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రెహమత్తున్నిసా, రాష్ట్ర వైసిపి నాయకులు షేక్ హయ్యత్ షరీఫ్, షేక్ గౌసి, ఫారుక్, షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన షాప్ ల వేలం పాటకు సర్వం సిద్ధం

**విస్సన్నపేట జనవరి 7 (వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక మండలం లోని శ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో వేలంపాటలకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి వి దుర్గాప్రసాద్ మీడియా సమావేశం తెలియజేశారు . 4 5 6 7 8 9 షాపులనందు సుగంధాది పరిమళాలు వెదజల్లే పూజా ద్రవ్యాలు అమ్ముకునేందుకు, అమ్మవారి పాదాల చెంత భక్తులు మొక్కులు తీర్చుకునే తలనీలాలు కొబ్బరిచిప్పలు మరియు వస్త్రాలు పోగు చేసుకునేందుకు హక్కును పొందేందుకు దేవాలయ ఈవో కార్యాలయంలో సంప్రదించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీ వాసవి సేవా సమితి మహిళా అధ్యక్షులుగా వాసా



**జగ్గయ్యపేట జనవరి 07 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా వాసవి సేవా సమితి మహిళ విభాగం అధ్యక్షురాలుగా వాసా నాగమణి నియమించినట్టు వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి తెలిపారు .గత ఏడాది ఆమె వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షురాలుగా చేసినట్టు తెలిపారు.ఆమెను 21 వ వార్డ్ కౌన్సిలర్ గెల్లా సంధ్యారాణి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు యన్నాకుల రాంబాబు,గౌరవ అధ్యక్షులు పేరూరి నరసింహారావు, యువజన సంఘం అధ్యక్షులు చౌట రమేష్,కె సోమేశ్వ రరావు లు అభినందించారు

## బ్యాట్మెంటన్ విజేత జీవన్ ను అభినందించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట జనవరి 7 (వార్తప్రభ)**పట్టణంలో జివిజె జడ్పీహెచ్ లో గల కెవికె ఇండోర్ స్టేడియం నందు శాప్ కోచ్ కీసర గోపి వద్ద శిక్షణ పొందుతున్న జగ్గయ్యపేట పట్టణం 9 వ వార్డు చింతల తోపు నకు చెందిన నందిగామ జీవన్ ఈనెల 02 న తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పారా బ్యాట్మెంటన్ సీఎం కప్ టోర్నమెంట్లో సుమారు 70 మంది పాల్గొనగా అందులో జీవన్ ప్రథమ స్థానం గోల్డ్ మెడలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య జీవన్ ను అభినందించి, శాలువాతో సన్మానించి, కప్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కి, కొచ్ గోపీకి జీవన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ,సయ్యద్ అన్వర్, కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, వల్లూరి వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ భాష, షేక్ నూరుద్దీన్,దగ్గుపాటి శ్రీను, సూరా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# జగ్గయ్యపేట ఏఎంసీ రేస్ లో అంగన్వాడీ టీచర్ సీతమ్మ ముందంజ

**● జగ్గయ్యపేట ఏఎంసి చైర్మన్ ఎస్సీ మహిళకు రిజర్వ్ కానుందని సమాచారం**

**జగ్గయ్యపేట జనవరి 7 (వార్తప్రభ)**జగ్గయ్య పేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కానుందన్న సమాచా రంతో పలువురు ఆ సామాజిక వర్గానికి చెందిన నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు కసరత్తు ప్రారంభించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పదవి తర్వాత ఆ స్థాయిలో ప్రాధాన్యత ఉన్న పదవి జగ్గయ్యపేట ఏఎంసీ చైర్మన్ పదవి. జగ్గయ్యపేట నియోజకవర్గం మొత్తం గ్రామాలన్నీ జగ్గయ్యపేట ఏఎంసీ పరిధిలోనే ఉండటంతో ఈ పదవికి అత్యంత ప్రాధాన్యత లభించింది. గతంలో జగ్గయ్యపేట ఏఎంసీ పదవి బీసి మహిళలకు రెండు పర్యాయాలు, జనరల్ కేటగిరీలో రెండు పర్యాయాలు రిజర్వు కాగా ప్రస్తుతం ఎస్సీ మహిళకు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని వార్తలు వెలువడుతున్నాయి.జగ్గయ్యపేట ఏఎంసి చైర్మన్ పదవి కోసం పలువులు ఎస్సీ నాయకులు ప్రయత్నా లు ప్రారంభించారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మాజీ ఏఎంసి డైరెక్టర్ మల్లెల కొండ సతీమణి అంగన్వాడి టీచర్ సీతమ్మ రేసులో ముందున్నారు. సీతమ్మ కుటుంబం మొదటి నుంచి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు నమ్మిన బంట్లుగా, వీర విధేయులుగా పేరుంది.మాజీ ఏఎంసీ డైరెక్టర్ మల్లెల కొండ కుటుంబం శ్రీరాం కుటుంబాన్ని మొదటి నుంచి అనుసరిస్తూ, మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. కొండ బాబాయ్ మల్లెల దాసు జగ్గయ్యపేట ప్రప్రధమ



మున్సిపల్ చైర్మన్ శ్రీరాం బదరీ నారాయణ ప్యానల్లో కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు. హనుమంతు రత్నకుమారి చైర్మన్ గా ఎన్నికైన సమయంలో శ్రీరాం ప్యానల్ నుంచి పోటీ చేసి కొండా తండ్రి డేవిడ్ స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తర్వాత తాతయ్య మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భం గా ఆయన ప్యానెల్ నుంచి కొండా వదిన మల్లెల చిట్టెమ్మ కౌన్సిలర్ గా ఎన్నికయ్యా రు. కొండా సోదరుడు బాబురావు ఎస్సీ ఎస్టీ సెల్ చైర్మన్ గా పేట రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. మల్లెల కొండ ఏఎంసీ డైరెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో కొండా తన సతీ మణి సీతమ్మకు అవకాశం ఇవ్వాలని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. మొదటి నుంచి శ్రీరాం సోదరులతో కలిసి నడిచిన మల్లెల కుటుంబం ఎన్నో క్లిష్ట పరిస్థితిలు ఎదురైనా తట్టుకొని వారితోనే ఉంటు రాజకీయంగా అండగా నిలిచారు. కొండా కుటుంబ సభ్యులకు సముచిత స్థానం కల్పించాలని అనేక మంది ఎస్సీ నేతలు కోరుతున్నారు. పట్టణంలో విలియంపేట ప్రాంతాన్ని శ్రీరాం కుటుంబానికి పెట్టని కోటగా తీర్చిదిద్దిన కొండాకు రాజకీయంగా సముచిత స్థానాన్ని కల్పించేందుకు శ్రీరాం సోదరుల సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలు స్తోంది. మల్లెల కుటుంబీకులపై జగ్గయ్యపేట ప్రాంతంలో వివాదరహితులుగా, రైతులకు సేవలు అందించడంలో, మాట కు కట్టుబడే కుటుంబంగా ఉన్న పేరు కొండా సతీమణి సీతమ్మకు కలిసొచ్చే అవకాశం ఉంది. ఏఎంసీ డైరెక్టర్ గా తన దైన శైలిలో పనిచేసి రైతులతో సన్నిహిత సంబంధాలను, మంచి అనుబంధాల్ని పెన వేసుకున్నారు.మల్లెల కుటుంబానికి పదవి ఇవ్వటం ఎస్సీ వర్గాలలో తెలుగుదేశం పార్టీకి మరింత ప్రతిష్ట పెంచుతుందని భావి స్తున్నారు

## గోపికా గీతం

(తిరుప్పావై)

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**



## ఇరవై రెండవ పాశురం:

"అంగణ్ మాఞ్ఞాలత్తరశర్ అభిమాన
బజ్ఞమాయ్ నన్దు నిన్ పళ్ళిక్కట్టిల్ కీళే
శఙ్ఞమిరుపార్ పోల్ వన్దుతలై ప్పెయ్ దోమ్
కింగిణివాయ్ చ్చెయద తామరప్పూప్పోలే
శెఙ్ఞణ్ శిరిచ్చిరిదే యేమ్మేల్ విళియావో
తింగళు మాదిత్తియను మెళున్దార్పోల్
అఙ్ఞణ్ణిరణ్డుం కొండు ఎఙ్ఞళ్ మేల్ నోక్కుదియేల్
ఎఙ్ఞళ్ మేల్ చాబ మిళన్దేలో రెమ్బావాయ్."

**వివరణ:** ఓ యాదవారుణ సారధి!ఈ భూమండలాన్ని ఏకఛత్రాధిపతులుగా పరిపాలించిన మహా చక్రవర్తులు, తమకు సేవలు చేయుచు, తమ దయా దృష్టి కోసం ఎదురుచూసినట్లు,మేము కూడా తమ శరణార్థులమై, వారి తరహాలోనే వచ్చి, తమ సింహాసనం వద్ద నిలిచియున్నాము.తమ సూర్యచంద్ర సమానమైన నేత్రములు,తామర పూల వంటి దివ్యమైన కనుసంధి నుండి కరుణారస దృక్కులను మాపై ప్రసరింపచేయుము.తమ వదనంలో చిరునవ్వుతో, తమ దివ్యమహిమను మాకు ప్రసాదించు.తమ సాన్నిధ్యము మాకు పరమానందమును,మా పాపకర్మల బంధములను తుదముట్టించును.తమ కరుణతో మా ముక్తి నందించు.మేము తమ దయను కోరుతూ వచ్చాము,తమ దివ్య అనుగ్రహాన్ని మాపై కురిపించగలిగేలా మమ్ము ఆశీర్వదించు.

**సందేశం:**ఈ పాశురం దైవ కరుణ మరియు శరణాగతికి ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. 1. భగవంతుని కరుణతో భక్తుల జీవితం మార్పు చెందగలదు. 2. భగవంతుని దివ్య దర్శనం, పాప కర్మల నుంచి విముక్తిని కలిగిస్తుంది. 3. భక్తి, వినయంతో కూడిన ప్రార్థన దైవ కరుణకు దారి తీస్తుంది.

**భక్తుల పిలుపు:**"ఓ గోపాలకృష్ణా! తమ కరుణా దృష్టితో మా పాపాలను నాశనం చేయండి.మాకు మీ దివ్య అనుగ్రహాన్ని ప్రసాదించి, మాకు ముక్తిని ప్రసాదించండి!"

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

## భారీగా గంజాయిని పట్టుకున్న పోలీసులు



**జగ్గయ్యపేట జనవరి 7 (వార్తప్రభ)**జగ్గయ్యపేట పోలీస్ వారికి రాబడిన సమాచారంతో నందిగామ ఏసీపి తిలక్ ఆధ్వర్యంలో భీమవరం టోల్ ప్లాజా వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిఘా పెట్టిన పోలీసులు.టోల్ ప్లాజా వద్ద పోలీసులు నిఘా తో తిరిగి విజయవాడ వైపు వెళ్ళిన కారు. విజయవాడ నుండి హైద్రాబాద్ వైపు ప్రయాణిస్తున్న కార్. వేగంగా కారు తిప్పడం తో అనుమానించి కార్ ను చేజ్ చేసిన పోలీసులు.గౌరవరం సమీపంలోని పొలాల్లో కార్ ను వదిలి పరారైయిన దుండగులు.కార్ డిక్కీ తెరచి చూడగా గంజాయని గుర్తించిన పోలీసులు.కార్ డిక్కీలో సుమారుగా 70 కిలోల గంజాయి ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులు పరారీ అయినట్లు సమాచారం తెలుస్తుంది.

## చేపలు పట్టుకుని జీవనం సాగిస్తున్న మాకు అన్యాయం చేయవద్దు

**కలువాయి జనవరి 7 (వార్తాప్రభ)**చేపలు పట్టుకుని జీవనం సాగిస్తున్న మాకు అన్యాయం చేయవద్దు అంటూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి గ్రామం లోని గిరిజనులు ఆందోళన చేపట్టారు.కలువాయి మండలం లింగంగుంట వద్ద సోమశిల బ్యాలెన్స్ రిజర్వాయర్ వద్ద చేపల వేట పై రెండు మత్స్యకారుల వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.సోమశిల మరియు కలువాయికి చెందిన మత్స్యకారులు వందల సంఖ్యలో ఒక్క చోటుకి చేరడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. సంఘటన స్థలానికి పోలీసులు రాజకీయ నాయకులు చేరుకొని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో అక్కడ ప్రశాంత వాతావరణంలో నెలకొంది.ఈ క్రమంలో కలువాయి గిరిజనులు మాట్లాడుతూ మేము గత 30 సంవత్సరాలుగా సోమశిల జలాశయం కాలువల్లో చేపలు వేట సాగిస్తూ జీవనం సాగిస్తున్నామని అయితే అనూహ్యంగా సోమశిల రాజుపాలెం గ్రామాలకు చెందిన కొంత మంది వేటకు రావడంతో మేము అడ్డుకున్నామని వారు ఏ మాత్రం మమ్మాలి లెక్క చేయకుండా వేట కొనసాగించేందుకు ప్రయత్నించగా లైసెన్స్ ఉన్న గిరిజనులు వందల సంఖ్యలో అక్కడికి



చేరుకోవడంతో స్థానిక నాయకులు చల్లా రఘు రామిరెడ్డి పాల పిచ్చి రెడ్డి రాపూరు సీఐ సత్య నారాయణ కలువాయి ఎస్ఐ సుమన్ జోక్యంతో సోమశిల రాజుపాళెం నుండి వచ్చిన మత్స్యకారులని బయటకు పంపడంతో అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొంది .కలువాయి గిరిజనులు యధావిధిగా వారి వేట కొనసాగించారు.

## అందరిలో ఒకడిగా.అన్న క్యాంటీన్ లో భోజనం చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 7 (వార్తప్రభ)**పట్టణంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో మంగళవారం ఖమ్మం వాస్తవ్యులు లేటు భూక్య నాయుడు (85వ పుట్టినరోజు)జ్ఞాపకార్థం వారి కుమార్తె మరియు అల్లుడు డాక్టర్,బి ఎస్ వి పద్మావతి , డాక్టర్,మూడు నారాయణ వారి జ్ఞాపకార్థం వెచ్చ శ్యాము సహకారంతో, అన్నా క్యాంటీన్ నందు శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రజలతో కలిసి అందరిలో ఒకడిగా భోజనం చేశారుఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, శ్రీరాం జయరామ్, వెచ్చ శ్యామ్, బంధం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాంబమూర్తి రోడ్డు లో వినూత్నంగా గార్బేజి లోడర్ పాయింట్

**● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు, కూరగాయల మార్కెట్ లాంటి ప్రదేశాలలో కూరగాయల వ్యర్థాలు జనావాసముండే ప్రదేశాలలో ప్రజలు వేసే వ్యర్థాలు ఎక్కువగా లోడర్ బిన్స్లో వేయడం వలన, చెత్త సేకరణ నిత్యం జరుగుతున్నప్పటికీ ఎక్కువ శాతం లో వ్యర్థాలు ఉండటం వలన అటువంటి ప్రదేశాలలో అనారోగ్యకరమైన వాతావరణం కలుగుతున్న తరుణంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర వినూత్నంగా ఆలోచించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు అటువంటి ప్రదేశాలలో లోడర్ బీన్స్ ను గార్బేజ్ లోడర్ పాయింట్లకు ఒక ప్రత్యేకమైన ఖాళీ స్థలంలో బహిరంగంగా కనపడకుండా ఉండేందుకు షెడ్డు లాంటి నిర్మాణం ఏర్పాటు చేసి ఆ లోడర్ బిన్లను ఆ షెడ్డు లోపల తరలించేటట్టు చర్యలు తీసుకున్నారు.మంగళవారం ఉదయం కమిషనర్ సాంబమూర్తి రోడ్లో ఏర్పాటు చేసిన గార్బేజి వాటర్ పాయింట్ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంబమూర్తి రోడ్లో ఒకవైపు రైతు బజార్ మరోవైపు ఇతర వ్యర్థాలు ఎక్కువగా వేసే ప్రదేశం కాబట్టి ప్రయోగాత్మకంగా ఈ సర్కిల్లో గార్బేజ్ లోడర్ పాయింట్ గా గుర్తించి ఒక ఖాళీ స్థలంలో బహిరంగంగా వ్యర్థాలు వేసే లోడర్ బిన్స్ కనిపించకుండా షెడ్డు లోపల లోడర్ బీన్స్ ని ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేటట్టుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. షెడ్డు లోపల లోడర్ బిల్స్ ని పెట్టడం వలన బహిరంగంగా వ్యర్థాలు ఉండవని, చెత



వాహనం వచ్చినప్పుడు లోడర్ బిన్ లో నుంచి అభ్యర్థులను ఎప్పటికప్పుడు తొలగించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఒక ప్రయోగాత్మకమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. వీటి కార్యచరణ సక్రమంగా ఉన్నచో ప్రతి సర్కిల్లో ఇటువంటి గార్బేజ్ లోడర్ పాయింట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తదుపరి ఎక్సెల్ ప్లాంట్ పర్యటించి ఆవుల కోసం నిర్మాణం చేసిన కాటిల్ షెడ్ ను పరిశీలించారు, రోడ్లపైన ఆకులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఆవులు బహిరంగంగా కనపడినచో వాటిని కాటన్ షర్ట్ కి తీసుకువచ్చి యజమానులకు భారీ జరిమానా విధించేటట్టు చర్యలు తీసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి రెడ్డిని తెలిపారు. తదుపరి హుక్ లోడర్ వెహికల్ పనితీరును పరిశీలించారు, రానున్న రోజుల్లో వ్యర్థాల సేకరణ మరియు రవాణా పటిష్టంగా జరిగేందుకు ఆవాహనాన్ని త్వరతగతిన వాడేటట్టు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎమ్ ఆర్ ఎఫ్) సెంటర్ ను పరిశీలించి ప్రతిరోజు పొడి చెత్తను వేరే చేసే పని కచ్చితంగా జరిగేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో వ్యర్థాలు తీసుకొచ్చే డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను పరిశీలించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా వాటి నిర్వహణ కూడా సరిగ్గా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఇంచార్జ్ వెహికల్ డిపో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏసు పాదం, ఇతర సానిటరీ మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అత్యంత పారదర్శకంగా ఆరోగ్య పెన్షన్ల పునఃపరిశీలన

**ప్రక్రియ పటిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయి కమిటీ - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం జనవరి 07(వార్తా ప్రభ ప్రతినిధి):-** సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తోందని..ఈ క్రమంలోనే ఆరోగ్య పెన్షన్లకు సమాన, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన ప్రయోజనాలు అందించాలనే ఉద్దేశంతో పెన్షన్ల ధ్రువీకరణ, పునఃపరిశీలన ప్రక్రియ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన రూ. 15 వేల పెన్షన్ల (వీల్ ఛైయిర్, బెడ్కు పరిమితమైన/ సివియర్ మస్కులర్ డిస్ట్రోఫీ కేసులు, ప్రమాద బాధితుల ధ్రువీకరణ, పునఃపరిశీలన ప్రక్రియను మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని సచివాలయం-1 పరిధిలో పరిశీలించారు. హెల్త్ పెన్షన్ లబ్ధిదారు తుకారాం రాజాను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రత్యేక బృందాలతో 358 పెన్షన్ల పునఃపరిశీలన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరుగుతోందని.. ఈ ప్రక్రియ పటిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జియో ట్యాగింగ్తో పాటు పునఃపరిశీలన వివరాలను డిజిటల్ యాప్లో నమోదు చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియ చేపట్టేందుకు బృందాలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, వివిధ శాఖల సమన్వయంతో జిల్లాలో ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం సజావుగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, మెడికల్ ఆఫీసర్ ఫర్వీన్, తదితరులు ఉన్నారు.

## వాసవి క్లబ్ లో పదవులు స్వీకరణ



**జగ్గయ్యపేట జనవరి 7 (వార్తప్రభ)**వాసవి క్లబ్ లో నందనవనం ప్రెసిడెంట్ గా సతీష్, ఆనందవనం ప్రెసిడెంట్ గా పబ్బతి జగదీష్, వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ గా సన్నే కిరణ్ లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి తాతయ్య , సుబ్బారావు గారు బాధ్యతలు చేపట్టిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పేరూరి వేణు, ఎం . బసవయ్య గుప్తా, పేరూరి నరసింహారావు, తుమ్మేపల్లి చిన్న, దాచేపల్లి శ్రీనివాసరావు, కర్లపాటి కొండ, మద్దుల ఉమామహేశ్వరరావు, రాయపూడి శ్రీకాంత్, చిత్తలూరి చంద్ర శేఖర్, సూరా సతీష్ మరియు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్లకు బకాయి బిల్లులు చెల్లించి ఆదుకోవాలి

**సీఎం చంద్రబాబుకు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నాయకుల వినతి**



**విజయవాడ పశ్చిమ జనవరి 7 : (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బకాయిపడిన బిల్లులను సాధ్యమైనంత త్వరగా చెల్లించి కాంట్రాక్టర్లను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం విజయవాడ నగరంలోని ఒక హోటల్లో జరిగిన బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అసోసియేషన్ సమయం వేషంలో ఇటీవల రుణాల ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన యువ కాంట్రాక్టర్ జనార్ధన్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలియజేసి నివాళులర్పించారు. అలాగే కాంట్రాక్టర్ జనార్ధన్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు డి. పంకజ్ రెడ్డి, వల్లభనేని వెంకటేశ్వరరావు, బి. రాఘవరావు, ఏ. నాగమల్లేశ్వరరావు ,సిహెచ్. రామకోటయ్య, పి. రాజబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు రాక సుమారు 57 మంది కాంట్రాక్టర్లు అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురంనకు చెందిన బి జనార్ధన్ రెడ్డి అనే యువ కాంట్రాక్టర్ తాను చేసిన పనులకు బిల్లులు రాక బ్యాంకుల వారి ఒత్తిడిని భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుండి సుమారు 2000 కోట్ల రూపాయలు మేరకు బిల్లుల బకాయిలు రావాల్సి ఉన్నాయన్నారు. కాంట్రాక్టర్ జనార్ధన్ రెడ్డి ఆత్మహత్య వంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వంలో కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపు విషయంలో కొంత వెసులుబాటు కల్పించి ఆదుకోవడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అయితే చేసిన పనులకు ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు కావడంలో ఆలస్యం అవుతున్నందున పనులు చేసేటప్పుడు చేసిన అప్పులు, వాటిపై వడ్డీ భారం పెరిగి కాంట్రాక్టర్లు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నారని నాయకులు వివరించారు. కాంట్రాక్టర్ల కష్టాలను గుర్తించి ప్రభుత్వం కాంట్రాక్టర్లు చేసిన పనులకు ఇవ్వాల్సిన బిల్లులను మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతపురంలో ఆత్మహత్యకు పాల్పడ్డ కాంట్రాక్టర్ జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే కాంట్రాక్టర్లు ఎవరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని ఆయన కోరారు. ఈ సమావేశంలో పలువురు చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా కలెక్టర్ ను మరియు ఎస్పీ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ.



**కైకలూరు జనవరి 7 (వార్తా ప్రభ)** ఈరోజు ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏలూరుజిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఐఏఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి,నియోజకవర్గ సమస్యలపై మరియు కొల్లేరు శాశ్వత పరిష్కారం గురించి,చర్చించారు. తరువాత ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ .ఏలూరుజిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.



## గుర్తుతెలియని వాహనం డీ వ్యక్తి మృతి

**కలువాయి జనవరి 7 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలం ఉయ్యాలపల్లి హైవే పై రోడ్ ప్రమాదం జరిగింది. అనంతసాగరం మండలం లింగంగుంట గ్రామానికి చెందిన చీలిపోగు చిన్నయ్య తన స్వగృహం నుంచి ఉయ్యాలపల్లిలో ఉన్న తన భార్య ఇంటి వద్దకు వెళ్ళాడు. రాత్రి 10 గంటల సమయంలో నేషనల్ హైవే పైకి వెల్లగా గుర్తు తెలియని వాహనం ఢీకొని చిన్నయ్య దేహం ముక్కలు ముక్కలైన రోడ్డు పై పడి శరీర భాగాలు విడిపోయి ఉండగా గ్రామస్తులు సమాచారం మేరకు రాపూర్ సీఐ సత్య నారాయణ, ఎస్సై సుమన్ ఘటన స్థలం వద్దకు వచ్చి విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రజల ప్రాణాలంటే అధికారులకు లెక్క లేదా?

- వరదలో దెబ్బతిన్న రహదారులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- డిసిసి అధ్యక్షులు బొర్రా కిరణ్



**ఇబ్రహీంపట్నం జనవరి 07(వార్తా ప్రభ ప్రతినిధి):-** బుడమేరు కాలువ పై నిర్మాణం జరుగుతూ పూర్తి కాకుండా ఆగిపోయిన వంతెనను కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పార్టీ నేతలతో కలిసి బుధవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడమేరు కాలువ పై వంతెన పూర్తి అయి సంవత్సరాలు అయినా, ఇప్పటివరకు రహదారికి ఇరు వైపుల వంతెనకు అప్రోచ్ కలపకుండా నిర్మాణ పనులు ఆపటం దురదృష్టకరం అని అన్నారు. ఎన్నో దశబ్దాల పురాతన శిథిలావస్థకు చేరి, కూలి పోవటానికి సిద్ధంగా వున్న వాహనాలు రాకపోకలు జరుగుతుండటం, ఎప్పుడైనా ఈ వంతెన కూలిపోయే ప్రమాదం వున్నది అని అన్నారు. వెంటనే బుడమేరు పై వున్న వంతెన లకు సంబందించిన మిగిలిపోయిన అప్రోచ్ పనులను ప్రభుత్వం నిర్మాణం పూర్తి చేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఇటీవలన వరదలు వలన గ్రామాలలో దెబ్బతిన్న రహదారులను యుద్ధ ప్రాతిపదిక పైన పూర్తీ చేయాలనీ అన్నారు. స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్,సర్పంచ్ గొంది సురేష్, చేరకూరి హరికృష్ణ, దార్ల నర్సింహారావు,రాగాల రాము.,చెరుకు ఆనందరావు, పిల్లమర్రి కుమార్, పోతురాజు థామస్ పాల్,వై కోటేశ్వరరావు, శ్రీను మరియు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీటీపీఎస్ కాలుష్యంతో ప్రజల ప్రాణాలకు పెను ప్రమాదం

**ఎన్టీటీపీఎస్ సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లను తక్షణమే విడుదల చేయాలి**

**- ఏపీఈఆర్సీ ఛైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్ కు జనసేన పార్టీ నేత అక్కల గాంధీ వినతి**



**ఇబ్రహీంపట్నం, జనవరి 7 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఎన్టీటీపీఎస్ కాలుష్యం నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ కోరారు. ఈ మేరకు విజయవాడ ఏ కన్వెన్షన్ లో మంగళవారం జరిగిన ప్రజాభిప్రాయ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) చైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీటీపీఎస్ బూడిద కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజ సంపద హరించుకుపోతుందని, వాటిని కాపాడకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని, ప్రజలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. రాజధానికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాలుష్యాన్ని అరికట్టాలని కోరారు. లేనిపక్షంలో కొత్తగా నిర్మాణాలు జరగవని, అభివృద్ధి నిలిచిపోయి అందరికీ నష్టం జరుగుతుందన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తోపుగుంటలో డ్రిప్ ఇరిగేషన్ ఫైనల్ ఇన్స్పెక్షన్



**కలువాయి జనవరి 07 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో సూక్ష్మ బిందు సేద్యం జిల్లా ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాసులు తోపుగుంట గ్రామంలో డ్రిప్ ఇరిగేషన్ ఫైనల్ ఇన్స్పెక్షన్ బొప్పాయిలో నిర్వహించి తదుపరి వ్యవసాయ అధికారి కార్యాలయం నందు వివిఏలకు సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలో ఆన్లైన్లో నమోదు అయినటువంటి లబ్ధిదారులకి త్వరితగతిన ఇన్స్పెక్షన్ చేసి డ్రిప్ వారి పొలాల్లో ఏర్పాటు చేసే విధంగా పూర్తి చేయాలని సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శివ నాయక్ బద్దెవోలు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి, డ్రమ్ సీడర్ వేసిన వరి రైతులకు కలుపు యాజమాన్యం అదేవిధంగా ఉల్లికోడుపై తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు తగు సూచనలు ఇచ్చారు. తదుపరి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో విఏఏలకు సమీక్ష సమావేశం నిర్వహించి ఈ-పంట గురించి మండలంలో వేసిన ప్రతి ఎకరా ఈ పంటలో నమోదు అయ్యేవిధంగా విఏఏ లు సమాచారం సేకరించి పంట నమోదు చేయవలసినదిగా తెలియజేశారు. అదేవిధంగా పంట నమోదు పూర్తి అయ్యాక ప్రతి రైతుతో ఇ.కేవైసీ పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. పంట కోత ప్రయోగాలపై ఏఎస్ఓ ప్రసాద్ మాట్లాడుతూ మండలానికి కేటాయించబడిన 50 సీసీలను విఏఏలకు ఏఈఓ లకు కెటాయించి ఫామ్ 1 లో వారి యొక్క సమాచారం నింపి పంపించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రాజెక్ట్ అధికారి బి.శ్రీనివాసులు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శివ నాయక్ మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ గారు,మండల టిడిపి నాయకులు సిహెచ్.రఘురామి రెడ్డి ఏఎస్ఓ ప్రసాద్ ఏఈఓలు విఏఏలు పాల్గొన్నారు.

# 9 నుంచి హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలు

**-పూర్తయిన ఏర్పాట్లు - 9న గుసుల్ తో ప్రారంభమై 11న దీపారాధనతో ముగింపు - మూడు రోజులు లక్షలాది మందికి అన్నసమారాధన**



**ఇబ్రహీంపట్నం, జనవరి 6 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలకు ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ నెల 9 నుంచి 11 వరకు జరిగే ఈ ఉరుసు మహోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కులమతాలకు అతీతంగా లక్షలాది మంది భక్తులు తరలి రానున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దర్గా కమిటీ ఏర్పాట్లు



చేస్తోంది. పనులు తుది దశకు చేరుకున్నాయి. బీ.కాలనీ సెంటర్ నుంచి దర్గా రోడ్డు, దర్గా ప్రాంగణం విద్యుద్దీపాల వెలుగుల్లో ధగధగలాడుతోంది. 9న సాయంత్రం 6 గంటలకు గుసుల్ మహోత్సవంతో ఉరుసు ప్రారంభం కానుంది. 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు దక్కిన వీధిలోని ముజావర్ల ఇంటి నుంచి గొప్ప మేళతాళాలు, విద్యుద్దీపాల అలంకరణలతో గంధం మహోత్సవం బయలుదేరి కొండపల్లి పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా 11వ తేదీ తెల్లవారుజామున హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గాకు చేరుకుంటుంది. అక్కడ భక్తులకు గంధం పంపిణీ చేస్తారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు చిరాగ (దీపారాధన)తో ఉరుసు మహోత్సవాలు ముగుస్తాయి. ఉరుసు మహోత్సవాల మూడు రోజులు లక్షలాది మంది భక్తులకు షా బుఖారి బాబా మసీదు వద్ద పీఠాధిపతి, సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా షా బుఖారి నిత్య అన్నదాన లంగర్ ఖానా ఆధ్వర్యంలో నిత్య అన్న సమారాధనకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 10వ తేదీ జరిగే గంధం మహోత్సవానికి ముఖ్య అతిథులుగా అజ్మీర్ దర్గాహ్ పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ సుల్తానుల్ హసన్ చిష్తి సాహెబ్, సూఫీ మత గురువులు హజ్రత్ కరీముద్దీన్ షా ఖాదరీ బాబా హాజరై అజ్మీర్ దర్గాహ్ చాదర్ ను హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గాలో సమర్పించనున్నారు. అదేరోజు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు ఉరుసు మహోత్సవాలకు హాజరై షా బుఖారి బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే అవకాశం ఉంది. ఇందుకోసం పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. భక్తులు దర్గాకు వెళ్లేందుకు ఐరన్ బ్రిడ్జి ఇరుకుగా మారడంతో గత ఏడాది ఏర్పాటు చేసినట్లే ఈ ఏడాది కూడా ఎన్టీటీపీఎస్ ప్రహరీని తొలగించి మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వృద్ధులు, మహిళలు, పిల్లలు ఈ మార్గాన సులువుగా దర్గాకు చేరుకునే అవకాశం ఉంది. పనులను దర్గా పీఠాధిపతి అల్తాఫ్ బాబా, కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

# సర్వ మానవా ప్రేమ-విశ్వాసం కలిగి ఉండాలి

**సహాయమాత వార్షిక మహోత్సవంలో నల్గొండ బిషప్ ధమన్ కుమార్**



**ఇబ్రహీంపట్నం జనవరి 7 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచంలోని మానవాళి ఎంత సాటి వారి పట్ల ప్రేమ, ఐక్యత కలిగి ఉండాలని, అప్పుడే ప్రపంచంలో శాంతి, సమాదానాలు ఉంటాయని నల్గొండ కథోలిక పీఠం బిషప్ కరణం థమన్ కుమార్ తెలిపారు. మంగళవారం నాడు ఇబ్రహీంపట్నంలోని సహాయమాత చర్చి వార్షికోత్సవం సందర్భంగా విచారణ గురువు బెల్లంకొండ అనిల్ కుమార్ బాస్కో ఆధ్వర్యంలో దివ్యబలి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ధవన్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మతం, కులం, ప్రాంతం పేరిట అలజడులు నెలకొన్నాయని, ఆలా కాకుండా అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. మతం అనేది మార్గంగా ఉండాలి తప్ప విభజనకు దారితీయకూడదని అన్నారు. ప్రభు చూపిన మార్గంగా ప్రకారం ప్రపంచ శాంతినీ ప్రతి ఒక్కరూ కోరుకోవాలన్నారు. లోకంలోని ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలన్నదే ప్రభువు అభిమతమన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి శాంతి, ప్రేమతత్వాన్ని అలవర్చుకొని నడుచుకోవాలని సూచించారు. సమాజ రక్షకుడిగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలిపారు. ప్రభువు చూపిన మార్గాలను అనుసరించడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రేమ, శాంతి, ఐక్యతే ప్రభు మార్గమని తెలిపారు. మరియ దళ సభ్యులు, విచారణ చిన్నారులు కోలాట ప్రదర్శన తో ధవన్ కుమార్ తో పాటు ఇతర గురువులకు స్వాగతం పలికారు. ముందుగా చర్చి ఆవరణలో నూతనంగా నిర్మించిన మహిమ దేవ రహస్యములను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విచారణ గురువులు, సిస్టర్స్, విశ్వాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించండి

**ప్రజాభిప్రాయ సేకరణలో అభ్యంతరాలు వ్యక్తం చేసిన మల్లాది విష్ణు, దేవినేని అవినాష్**

**ఏపీఈఆర్సీ రెగ్యులేటరీ కమీషన్ ఛైర్మన్ కు వినతిపత్రం అందజేత**



**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రజలపై ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వం మోపుతున్న భారాలను వెంటనే ఉపసంహరించాలని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. విద్యుత్ టారిఫ్ ల అంశంపై ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మంగళవారం ఏ1 కన్వెన్షన్ సెంటర్ నందు వైసీపీ జిల్లా అధ్యక్షులు దేవినేని



అవినాష్ తో కలిసి ఏపీఈఆర్సీ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్ కు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 2025-26లో భారాలు లేవంటూనే సర్దుబాటు ఛార్జీల ద్వారా రూ. 15,485.36 కోట్ల భారం ముందుగానే మోపారని మల్లాది విష్ణు ఆరోపించారు. ఏ.ఆర్.ఆర్. ప్రతిపాదనలకు సంబంధం లేకుండా వినియోగదారులపై వివిధ రూపాల్లో భారం మోపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు 50 లక్షల పేద కుటుంబాలతో సహా 2 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులపై అధిక భారం పడుతోందన్నారు. రెండు కోట్ల మంది వినియోగదారులలోనూ గృహ వినియోగదారులే దాదాపు 1.5 కోట్ల మంది ఉన్నట్లు వెల్లడించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం 2014-19 మధ్య ఐదేళ్ల కాలంలో డిస్కంలకు రూ. 15 వేల కోట్లు మాత్రమే సబ్సిడీ ఇవ్వగా.. తర్వాత వచ్చిన వైఎస్ జగన్ ప్రభుత్వం రూ. 45 వేల కోట్లకు పైగా విద్యుత్ రంగానికి అందజేసి ఆదుకుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సబ్సిడీలు భరించేందుకు నిరాకరిస్తూ.. వినియోగదారులపై నిర్లక్ష్యంగా రూ. 15,485.36 కోట్లకుపైగా ఛార్జీల భారాన్ని మోపుతోందని ఆరోపించారు. ఫలితంగా అద్దె గృహాలలో చాలీచాలని జీతాలతో కుటుంబాలు నడిపే వారికి ఈ విద్యుత్ ఛార్జీలు పెనుభారంగా మారాయన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 1,50,295 విద్యుత్ కనెక్షన్లకు గానూ ప్రతినెలా 30.73 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోందని మల్లాది విష్ణు తెలిపారు. అదనపు వడ్డింపులతో కలిపి నియోజకవర్గ ప్రజలపై రూ. 150 కోట్ల భారం పడుతున్నట్లు వెల్లడించారు. కనుక కరెంట్ ఛార్జీలు పెంచమని, అవసరమైతే తగ్గిస్తామని పైగా వినియోగదారులే విద్యుత్ అమ్ముకునేలా చేస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇంధన సర్దుబాటు ఛార్జీల భారాన్ని వినియోగదారుల మీద మోపకుండా రాష్ట్ర ప్రభుత్వం, డిస్కంలే భరించాలని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను సైతం పునరుద్ధరించాలని పేర్కొన్నారు.

# సాంప్రదాయ వేట కొనసాగించే చెరువులు ధ్వంసంపై కొల్లేరు సంఘ నాయకులు తీవ్ర ఆందోళన

**కొల్లేరు సమస్యలను పరిష్కరించాలి.రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే ఏసురాజు.**





**కైకలూరు జనవరి 7 (వార్తా ప్రభ)** కొల్లేరు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, కైకలూరు ట్రావెల్స్ బాంగ్లాలో ఏలూరు,పశ్చిమగోదావరి జిల్లాల కొల్లేరు సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఇప్పటికే కొల్లేరులో జీవనం సాగించేందుకు ప్రజలు అనే ప్రయాసలు పడుతున్నారని ఈ నేపథ్యంలో సాంప్రదాయ వేటను కొనసాగించే చెరువులు సైతం అటవీ శాఖ అధికారులు ధ్వంసం చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కొల్లేరు మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కొల్లేరు సంఘం నాయకులు కోరారు. ఇందులో వడ్డీ సాధికార రాష్ట్ర కన్వీనర్ భలే యేసురాజు,నాయకులు సైదు సత్యనారాయణ,మండల టిడిపి పార్టీ అధ్యక్షులు త్రినాధ రాజు, మండవల్లి జడ్పిటిసి ముంగర మల్లికార్జున,జనసేన నాయకులు కొల్లిబాబి,రెండు జిల్లాల కొల్లేరు లంక గ్రామాల పెద్దలు,సర్పంచులు ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సుజాత నగర్ కు మహర్ధశ తెచ్చారు

**ఎమ్మెల్యే కూనం నేని కి మండల వాసులు సన్మానం**



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 7 (వార్తా ప్రభ ప్రతినిధి):** సుజాతనగర్ మా మండలాన్ని చరిత్ర పుటల్లో ఎక్కించారని సుజాతనగర్ మండల వాసులు ఎమ్మెల్యే కూనం నేని ను కీర్తించారు. మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మండల రైతులు ఆధ్వర్యంలో సుజాతనగర్ ను కార్పొరేషన్ లో కలిపి నందుకు ఎమ్మెల్యేకు ఘనం గా సన్మానించారు .ఈ సందర్భంగా గా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా కల నెరవేరింది అన్నారు. కొత్తగూడెం కు ఎయిర్ పోర్ట్ తో పాటు కార్పొరేషన్ రావడం చాలా సంతోషంగా వుందని అన్నారు. సుజాత నగర్ మూడవ సిటీ కాబోతుందని అన్నారు. భవిష్యత్ లో భూములు,ఆస్తులు విలువ పెరుగుతాయన్నరు. కార్పొరేషన్ వల్ల మార్కెటింగ్ తో పాటు ఉపాధి అవకాశాలు పెరుగు తాయన్నరు. రానున్న రోజుల్లో పెద్దమ్మ తల్లి గుడి నుండి లక్ష్మీదేవి పల్లి,చుంచుపల్లి మండలాలు కార్పొరేషన్ లో కలుపు తానన్నరు. గిరిజన చట్టాలు దీనికి అడ్డురావని అన్నారు. కార్పొరేషన్ కావడనికి నాకు సహకరించిన కాంగ్రెస్ ముగ్గురు మంత్రులకు అభినందనలు తెలుపుతానని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో స్థానిక రైతులు లక్ష్మీనారాయణ ,మూడ్ గణేష్,మన్నేపల్లి.రవి, కీసర బ్రహ్మానందం రెడ్డి,తాళ్లూరి పాపారావు,ధర్మారావు,కే.హన్మంతు రావు,నడి కట్టు , రోసి రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## గోపికా గీతం

(తిరుప్పావై)

ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

## ఇరవై మూడవ పాశురం:

"మారిమలై ముళ్జల్ మన్నిక్కిడన్దుఱ్గుమ్
శీరియ శ్గిరివిత్తుత్తీ విళిత్తు
వేరిమయిర్ ప్గొ వెప్పాడుమ్ పేర్ న్దుదరి
మూరి నిమిర్ న్దు ముళ్గప్పురప్పట్టు
పోదరుమాపోలే, నీ పూవైప్పూవణ్ణా ! ఉన్
కోయిల్ నిన్గినే ఫోన్దరుళి కోప్పుడైయ
శీరియ శ్గిపనత్తిరున్దు యామ్ వన్ద
కారియమారాయ్ న్దరుళేలో రెమ్బావాయ్."

**వివరణ:** మహా కర్ణి గుహలలో శీతాకాలంలో హాయిగా నిదురించిన సింహం, మేల్కొన్న వెంటనే తన అట్టహాస గర్జనతో నిప్పుకణికల వలే జూలును నిప్పించి, తన గర్వోన్నత తేజస్సుతో గుహను వదిలి బయటకు రాజీవితో వచ్చిన విధముగా,ఓ అతసీ పుష్పసంకాశ శరీరవర్ణం గల యాదవ మేఘలా!

నీవు నీ గోకులసీమను వదిలి,నీ శ్రేష్ఠమైన సింహాసనాన్ని అధిష్టించి,మా చెంతకు విచ్చి, మా కోరికలు తీర్చుము.మేము నీ ప్రియమైన గోపికలమై,నీ ఆశ్రయాన్ని కోరుతూ వచ్చాము.మా కోరికలను నీ దివ్య దృష్టితో తీర్చగలవు.మేము నీ దివ్య సన్నిధికి చేరడం మాత్రమే కాదు,మా భక్తి, మా ప్రణయాన్ని నీకు అర్పించడం మా దైవ కర్తవ్యమని భావిస్తున్నాము.కావున, మమ్మల్ని దయతో అనుగ్రహించు, మా కోరికలను నెరవేర్చు.

**సందేశం:** ఈ పాశురం దైవ అనుగ్రహం, భక్తి, మరియు శరణాగతికి ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

1. భగవంతుని సన్నిధికి చేరడానికి భక్తుల అవిరామ ప్రయత్నం స్పష్టంగా వ్యక్తమవుతుంది. 2. శ్రద్ధ, విధేయతతో కూడిన ప్రణయ భావం, దైవ అనుగ్రహాన్ని పొందడానికి అత్యవసరం. 3. దైవానికి శరణు పొందడం పాపబంధాల నుండి విముక్తి కలిగించగలదు. భక్తుల పిలుపు:"ఓ గోపాలకృష్ణా! మీ దివ్య దృష్టితో మా కోరికలను తీర్చండి.మీ సన్నిధిలో మేము సాంత్వన పొంది, ముక్తి పొందగలమని మా నమ్మకం."

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

రచయిత - వై.ఎస్. యాదవ్,
ఛైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు 3200 స్వాధీనం.



**కలిదిండి జనవరి 7 (వార్తా ప్రభ)** కలిదిండి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి వెంకటేశ్వరరావు ఈరోజు ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ ఐపీఎస్ ,ఏలూరు.ఎస్.పి డి శ్రావణ్ కుమార్ , కైకలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యొక్క ఆదేశాలపై పోలీస్ స్టేషన్ ఎస్సై వి వెంకటేశ్వరరావు,కలిదిండి మండలంలోని పడమట పాలెం గ్రామంలో పేకాటాడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3200 రూపాయలు సీజ్ చేసి,కేసు నమోదు చేశారు.

# నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో లస్కర్ ల వ్యవస్థను ఏర్పాటు చేయాలి

**ప్రాజెక్టు కమిటీ పరిధిలో ఎన్.ఎస్.పి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి**

**విజయవాడలో జరిగిన నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో తీర్మానాలు ఆమోదించిన సభ్యులు**

**విజయవాడ పశ్చిమ జనవరి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం విజయవాడ జలవనరుల శాఖ ఆవరణలోని రైతు శిక్షణా కేంద్రంలో ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడవ జోన్ కు కృష్ణానదీ యాజమాన్య బోర్డు డిశెంబరు, జనవరి మాసాలకు 12 టి.ఎం.సి లు నీటి విడుదల ఉత్తర్వులు ఇస్తే, తెలంగాణ ప్రభుత్వం గత నెల రోజులుగా తాత్సారం చేసి నిన్ననే అరకొరగా 600 క్యూసెక్కులు విడుదల చేసిందని వీటిని 1,700 క్యూసెక్కులకు పెంచి మన ఆంధ్రా బోర్డరుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు కమిటీ కాంపెటెంట్ అథారిటీ, విస్సన్నపేట పులిచింతల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు ఎస్.శ్రీరామకృష్ణ మాట్లాడుతూ జలవనరుల శాఖ అధికారులు నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ లు సమన్వయంతో పనిచేసి పైన తెలంగాణ నుంచి వచ్చే సాగర్ నీటిని వృధా కాకుండా ఆయకట్టు చివరి ప్రాంతానికి తీసుకువెళ్ళాలని సూచించారు. ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వీరబాబు మాట్లాడుతూ నీటి సంఘాల ప్రతినిధులు రైతుల సౌకర్యార్థం నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయటానికి జలవనరుల శాఖ ఆవరణలో భవనం కేటాయించాలని, ప్రాజెక్టు కమిటీ పరిధిలో డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఖాళీగా వున్న స్థలాల్లో రైతు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోవాలని సమావేశంలో అధికారులను కోరారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ లు మాట్లాడుతూ గత వై.సి.పి ప్రభుత్వంలో ఎడమ కాలువ పరిధిలో సాగునీటి వ్యవస్థ నిర్వీర్యమైందని కాలువల్లో ఉన్న కంప, పూడిక తొలగించి ఆయకట్టు చివరి ప్రాంతానికి సాగునీరు వెళ్ళటానికి చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎన్.ఎస్.పి నూజివీడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.గోపినాథ్, జగ్గయ్యపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.సంతోష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



# అత్యంత పారదర్శకంగా ఆరోగ్య పెన్షన్ల పునఃపరిశీలన

- షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక బృందాలతో కొనసాగుతున్న ప్రక్రియ
- ప్రక్రియ పటిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయి కమిటీ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తోందని.. ఈ క్రమంలోనే ఆరోగ్య పెన్షన్లకు సమాన, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన ప్రయోజనాలు అందించాలనే ఉద్దేశంతో పెన్షన్ల ధ్రువీకరణ, పునఃపరిశీలన ప్రక్రియ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన రూ. 15 వేల పెన్షన్ల (వీల్ ఛైయిర్, బెడ్‌కు పరిమితమైన/ సివియర్ మస్కులర్ డిస్ట్రోఫీ కేసులు, ప్రమాద బాధితులు) ధ్రువీకరణ, పునఃపరిశీలన ప్రక్రియను మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ.. ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని సచివాలయం-1 పరిధిలో పరిశీలించారు. హెల్త్ పెన్షన్ లబ్ధిదారు తుకారాం రాజాను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రత్యేక బృందాలతో 358 పెన్షన్ల పునఃపరిశీలన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరుగుతోందని.. ఈ ప్రక్రియ పటిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జియో ట్యాగింగ్‌తో పాటు పునఃపరిశీలన వివరాలను డిజిటల్ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియ చేపట్టేందుకు బృందాలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, వివిధ శాఖల సమన్వయంతో జిల్లాలో ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం సజావుగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు ఉన్నారు.

# కోడి పందాలను ఉపేక్షించేది లేదు - తహశీల్దార్ డి.వనజాక్షి.



**చల్లపల్లి: అవనిగడ్డ,జనవరి 7 (వార్తాప్రభ) :** కోడి పందాలు నిర్వహించడం, పాల్గొనడం చట్టరీత్యా నేరమని చల్లపల్లి తహశీల్దార్ డి వనజాక్షి తెలియజేశారు. మంగళవారం చలపల్లి తహశీల్దార్ వారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ , చల్లపల్లి మండలంలో కోడి పందాలు జరక్కుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. సీఐ కె ఈశ్వరరావు మాట్లాడుతూ, కోడిపందాలు నిర్వహణకు ఎక్కడైనా బర్లు ఏర్పాటు చేస్తుంటే వెంటనే తమకు తెలియజేయాలని పేర్కొన్నారు. పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, కోడి పందాలు పేకాటను నివారించేందుకు గ్రామస్థాయిలో మరియు మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో ఎ.వెంకటరమణ మాట్లాడుతూ, కోడిపందాలు నిర్వహించు గ్రామస్థాయిలో గుర్తించి అధికారులకు తెలియజేయాలన్నారు. మండల వైద్యాధికారి పి.మనోజ్ మాట్లాడుతూ, కోడిపందాలు నిర్వహించడం ద్వారా జీవన హింస చట్ట రీత్యా నేరమని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. కోడి పందాలు నిర్వహించడం నేరమని పేర్కొంటూ రూపొందించిన పోస్టర్ను విడుదల చేశారు.

# వృద్ధులపై కరుణ చూపాలి



**చల్లపల్లి: అవనిగడ్డ,జనవరి 7 (వార్తాప్రభ) :** వృద్ధాప్యం శాపం కానీయకుండా వృద్ధులపై ప్రతి ఒక్కరూ కరుణ చూపించాలని తహశీల్దార్ డి. వనజాక్షి పేర్కొన్నారు. చల్లపల్లి మండల తాహశీల్దార్ వారి కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి నెలా మొదటి మంగళవారం సీనియర్ సిటిజన్స్ సమావేశం నిర్వహిస్తారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మహిళా పోలీసులు గ్రామ స్థాయిలో వృద్ధుల వివరాలను తీసుకోవడంతో పాటు , వారు ఎదురుకుంటున్న సమస్యలపై సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. తల్లిదండ్రులైన వృద్ధులను సరిగా పట్టించుకోకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవో ఎ . వెంకటరమణ మాట్లాడుతూ, వృద్ధ మిత్ర యాప్ ద్వారా సమగ్ర సమాచారాన్ని సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి. సుబ్రహ్మణ్యం, మండల పశు వైద్యాధికారి పి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల న్యూ ఇయర్ వేడుకలు



**కృత్తివెన్ను,జనవరి 7 (వార్తాప్రభ) :** శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘం కార్మికులు జనవరి 2025 మొదటి మంగళవారం సందర్భముగా ఆనవాయితీగా జరుపుకునే సమావేశం లో బంటుమిల్లి రజక వీధిలో గల గంగానమ్మ గుడి వద్ద విందు కార్యక్రమం జరుపుకున్నారు మరియు ప్రతి మనిషి జీవితంలో బీమా ఎంతో ముఖ్యమైనదని నమ్మకమైన భరోసా ఇస్తుందని ప్రతి ఒక్కరు జీవిత బీమా చేయాలని ఎల్ఐసి ఏజెంట్ మల్లికార్జున రావు బీమా ఆవశ్యకతను తెలియజేస్తూ 2025 నూతన సంవత్సర ఎల్ఐసి క్యాలెండర్ నాయి బ్రాహ్మణ కార్మికులకు పంపిణీ చేశారు. సంఘ కార్మికులు మాట్లాడుతూ ఐక్యమత్యమే మహబలమని నాయి బ్రాహ్మణ కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని ఐక్యంగా ఉంటే సాధించలేనిది ఏమీ లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు అధ్యక్షులు మాటూరి కుమార్ ,ఉపాధ్యక్షులు దేవరపల్లి శీను, మాజీ అధ్యక్షులు పొదిలి వెంకన్న, సెక్రెటరీ మేడూరి సాయి, జాయింట్ సెక్రటరీ జంపాల సాయి, ముత్యాలపల్లి దుర్గారావు, దాలిపర్తి బాబి, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ కాపు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా కూనసాని నాగబాబు



**కృత్తివెన్ను,జనవరి 7 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన కార్యదర్శి కూనసాని నాగబాబుకు మరో అరుదైన గౌరవం దక్కింది. జాతీయ కాపు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ సోమవారం జాతీయ కాపు సంఘం (జె కె ఎస్) వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా కూనసాని నాగబాబు మాట్లాడుతూ, కాపుల అభ్యున్నతికి వారి సంక్షేమానికి కృషి చేస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, జాతీయ కాపు సంఘం నియమ నిబంధనలను అనుసరించి పని చేస్తానని, జెకెఎస్ చేపట్టబోయే అన్ని కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటానని తెలియజేశారు. కాపు సామాజిక వర్గ అభివృద్ధికి వారి హక్కుల సాధన కోసం కమిటీ వారు తీసుకునే అన్ని నిర్ణయాలను తూచా తప్పకుండా కృష్ణాజిల్లాలో అనుసరిస్తానని తెలియజేశారు. తన ఈ నియామకానికి సహాయ సహకారాలు అందించిన జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు కి, బసవ చిన్న బాబుకు గోలకోటి వెంకటరెడ్డికి తన కృతజ్ఞతలు తెలియజేశారు. జె కె ఎస్ కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నాగబాబుకు పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు...

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్నికల సంఘం

**ఢిల్లీ,జనవరి 7 (వార్తాప్రభ) :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. కేంద్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఢిల్లీలో 70 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఫిబ్రవరి 5న పోలింగ్, ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు ఉంటుందని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ జనవరి 10న విడుదల అవుతుంది. నామినేషన్ల సమర్పణకు జనవరి 17 చివరి తేదీ. నామినేషన్ల పరిశీలన జనవరి 18న ప్రారంభం కానుంది. జనవరి 20 వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. ఢిల్లీలో మొత్తం 1.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 2.08 లక్షల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 13,033 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. 85 ఏళ్లు పైబడిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది.

# ఏ ఒక్క గుండె ఆగకూడదు -ఏ కుటుంబం బాధపడకూడదు

- ఆరోగ్యమే మహాభాగ్యం పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం
- రక్తహీనత లేని రామచంద్రపురం సాధనే లక్ష్యం
- హార్ట్ స్ట్రోక్, క్యాన్సర్ మరణాలు తగ్గించడమే లక్ష్యం
- డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు కృషి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



**రామచంద్రపురం, జనవరి 7 (వార్తాప్రభ) :** సమాజం బాగుండాలంటే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం ఉండాలనే స్ఫూర్తితో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు రుణం తీర్చుకునే దిశగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఒక ప్రక్క అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే మరో ప్రక్క సామాజిక సేవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఇప్పటికే వికలాంగులు, వితంతువులు, వృద్ధులు,నిరుద్యోగులు పట్ల తనకున్న ఔదార్యాన్ని చాటుకుంటూనే తన వ్యక్తిగత నిధులను సైతం హెచ్చిస్తూ.. ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ ఆర్థిక సహాయం చేస్తూ, ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితంలో ఆనంద వెలుగులు నింపుతున్నారు.అదే కోవలో రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యవంతులై, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనే మహోన్నత లక్ష్యంతో 'ఆరోగ్యమే మహాభాగ్యం పైలట్ ప్రాజెక్టు' కు శ్రీకారం చుట్టారు.ఆ వివరాలను మంత్రి సుభాష్ మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో హెల్దీ హార్ట్ మిషన్ ద్వారా హార్టు ఎటాక్ లు నియంత్రించేందుకు కార్యచరణ రూపొందించామని, ఈ బృహత్తర కార్యక్రమానికి, ప్రముఖ వైద్యులు కోట. సతీష్ తో పాటు, సి ఎస్ ఆర్ నిధులను ఇచ్చేందుకు ఒక ప్రైవేటు కంపెనీ సహకారం తీసుకుంటున్నామన్నారు. ముందుగా నియోజకవర్గంలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి, ఆరోగ్యం పట్ల వారిలో చైతన్యం,అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వ్యక్తిగత నిధులను కూడా కేటాయిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. రామచంద్రపురంలో రక్తనిధి,అనాధ ఆశ్రయాలు ఏర్పాటు చేసి ఆదుకుంటామన్నారు. ప్రముఖ వైద్యులు కోట సతీష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గ ప్రజలకు మేలు చేయాలని సదుద్దేశంతో మంత్రి సుభాష్ హెల్దీ హార్టు మిషన్ కు ముందుకు రావడం గర్వకారణం అన్నారు.వ్యాధి ప్రారంభ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారైనా బిపి,షుగర్, కొలెస్ట్రాల్, 2డి ఎకో, టిఎంటి, క్రియాటినిన్ వంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తొలుత వ్యాధిపై అవగాహన కలిగి ఉండడం,వ్యాధిని గుర్తించడం,వైద్యం అందేలా చేయడం, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి 90 నిమిషాల్లో వైద్యం అందేలా చూస్తే మరణాల రేటును తగ్గించవచ్చునని అన్నారు.నూటికి 20% మందికే ఆధునిక వైద్యం అందుతుందని,మిగిలిన 80 శాతం ప్రజలకు వైద్య సహాయం అందించడమే మా కర్తవ్యం అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే ఆకాంక్షతో ప్రజలకు మేలు చేయాలనే తపనతో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తీసుకున్న నిర్ణయాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సుభాష్ ఆశయాలు సిద్ధించి కోరికలు సాకారం అవ్వాలని మనమూ కోరుకుందాం.

# లోన్ ల రికవరీ లో ఆగిరిపల్లి ముందంజలో ఉంది

- ఏపీఎం దయాల రాజశేఖర్



**ఆగిరిపల్లి, జనవరి 7 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండల మహిళా సమైక్య సమావేశం ఏపీఎం దయాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి వెలుగు కార్యాలయంలో జరిగింది. ఆగిరిపల్లి మండల మహిళా సమైక్య కార్యదర్శి సయ్యద్ భాషీరా అధ్యక్షతన జరిగింది. ఆగిరిపల్లి మండల సమైక్య ఈసీ కమిటీ సమావేశంలో ఏపీఎం దయాల రాజశేఖర్ మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలం రుణాల రికవరీలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని, బ్యాంకు లింకేజీ రుణాల మంజూరు లో కూడా జిల్లాలో ముందంజ స్థానంలో ఉందని, ఆగిరిపల్లి మండలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు వారు తయారు చేసుకునే ఉత్పత్తులకు మై స్టోర్ అనే యాప్ ద్వారా, అమెజాన్ ఫ్లిప్కార్ట్ వంటి సంస్థల లాగా ఇంటి వద్దకే డ్వాక్రా ప్రొడక్ట్స్ సప్లై చేయటం జరుగుతుందని తెలియజేశారు. స్వయం సహాయక సంఘాలలో ఉండి డ్వాక్రా ఉత్పత్తుల తయారు చేసే వాళ్ళు ఎవరైనా సరే మై స్టోరీ ఆఫ్ లో నమోదు చేయించుకుని, ఆదాయం ద్వారా అభివృద్ధి చెందాలని కోరారు. ఏరియా కోఆర్డినేటర్ త్రిపుర సుందర్రావు మాట్లాడుతూ మొబైల్ బుక్ కీపింగ్,స్త్రీనిధి, ఉన్నతి మొదలైనటువంటి లోన్లు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఉల్లాస్ ప్రోగ్రాం ద్వారా వయోజన విద్య కార్యక్రమం లో భాగంగా 27 వాలంటీర్ టీచర్స్ లకు, అక్షర వెలుగు సంక్షిప్తవాచకం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఏరియా కోఆర్డినేటర్ త్రిపుర సుందర్రావు, ఏపీఎం దయాల రాజశేఖర్,లీగల్ కోఆర్డినేటర్ పసిగళ్ల ప్రసాదు, శ్రీనిధి మేనేజర్ గోపి, సీసీలు దివ్య,లక్ష్మి హుస్సేన్ బి, కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు మరియు అకౌంటెంట్ రజిత మరియు వివో ప్రెసిడెంట్ లు పాల్గొన్నారు.

# వడ్డెర ఓబన్న జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి-తిరుపతి శ్రీనివాసరావు

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ను కలిసిన వడ్డెర సంక్షేమ సంఘం నేతలు





**జి.కొండూరు/మంగళగిరి,జనవరి 7 (వార్తాప్రభ) :** వడ్డెర ఓబన్న జయంతి ని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిం చాలని వడ్డెర సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు తిరుపతి శ్రీనివాస రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆ సంఘం నేతలతో కలిసి మంగళవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం గా సంఘ నాయకులు మాట్లాడుతూ జనవరి 11న వడ్డెర ఓబన్న జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని,దానికి సంబదించిన అధికారిక ప్రకటన కూడా చేయలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.తొలితరం స్వతంత్ర సమర యోధుడు బ్రిటిష్ వారిని సైతం గడగడలాడించిన చరిత్ర కలిగినటువంటి నాయకుడు ఓబన్న అని వారు గుర్తు చేశారు.రాష్ట్రంలో మొత్తం 40 లక్షలు మందికి పైగా వడ్డెర సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని వెల్లడించారు.ఓబన్నలాంటి సమరయోధుడు పుట్టిన వడ్డెర సామాజిక వర్గానికి ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ సముచిత స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అయినా తమను గుర్తించాల ని కోరారు.తమ సామాజిక వర్గంలో 80 శాతం మంది తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని కూటమి అధికారంలో రావడానికి కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో వడ్డెరలు సామాజికంగా ఆర్థికంగా, రాజకీయ పరంగా కూడా వెనకబడి ఉన్నారని,వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని మంత్రిని కోరామని తెలియజేశారు. అందుకు మంత్రి సవిత సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఒకటి రెండురోజుల్లో తప్పకుండా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వడ్డెర ఓబన్న జయంతిని జరిపేలా అధికారిక ప్రకటన విడుదల చేయిస్తామ ని మంత్రి హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సవిత ను శాలువాతో సత్కరించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బూరుసు శివ, గండి కోట సీతయ్య, నాయకులు బత్తుల సంజీవ రాయుడు, బత్తుల నాగేశ్వరరావు,దుర్గారావు, భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కుడుపూడి రాఘవమ్మ మృతి

- సిపిఎం జిల్లా కమిటీ ఘన నివాళి



**అమలాపురం,జనవరి 7 (వార్తాప్రభ) :** కూలి పోరాటాల ధ్రువ తార కామ్రేడ్ కుడిపూడి రాఘవమ్మ మంగళవారం మధ్యాహ్నం మరణించారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నేను తుది శ్వాస విడిచారు. కుడిపూడి రాఘవమ్మ మరణానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కుడిపూడి రాఘవమ్మ మరణం సిపిఎం జిల్లా ఉద్యమానికి తీరని లోటన అన్నారు. వ్యవసాయ కూలీ పోరాటాలు,మద్యపాన వ్యతిరేక పోరాటాలలో క్రియా శీలంగా పనిచేశారని,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలుగా చాలా కాలం సేవలందించారని తెలిపారు ఐద్వా జిల్లా అధ్యక్షురాలుగా పనిచేశారు.వ్యవసాయ కార్మిక సంఘానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షురారాలిగా పని చేశారు ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలుగా, రాష్ట్ర కమిటీ సభ్యురాలుగాను కొనసాగుతున్నారనితెలిపారు. కుడిపూడి రాఘవమ్మ మృతికి వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. బలరాం, అంద్రా మాల్యాద్రి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు డాక్టర్ చల్లా రవి కుమార్, డివి రాఘవులు ఎన్.బలరాం, జి.దుర్గా ప్రసాద్, కె. కృష్ణవేణి టి.నాగవరలక్ష్మి డి.లక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు తాడి శ్రీరామూర్తి,కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. జ్యోతిబసు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.సురేద్ర ఎంటివి సుబ్బారావు ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కె. శంకర్,కో-కన్వీనర్ కె. ప్రణీత్,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కన్వీనర్ శెట్టిబత్తులు తులసిరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి. ఎస్తేరు రాణి,కార్యదర్శి మలాకా సుభాషిని అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు బి. వెంకటలక్ష్మి కోశాధికారి పి అమూల్య తదితరు సంతాపాన్ని తెలిపారు.

# తెలంగాణలో కక్ష సాధింపు రాజకీయాలు నడుస్తున్నాయి -భారాస నేత రవీందర్ యాదవ్




**శేరిలింగంపల్లి,జనవరి 7 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుట్ర పూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఏనాడో కేటీఆర్ వెల్లడించారని తెలిపారు.ఉద్యమంలో ఇలాంటి కేసులను ఎన్నో చూసి వచ్చారని,రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడేవాళ్లు ఎవరూ లేరన్నారు.హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన కేటీఆర్ పేరును జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు.రేవంత్ రెడ్డి చేయని తప్పును జరిగినట్లుగా చూపించే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు.ఫార్ములా ఈ రేసు కేసులో నయా పైసా అవినీతి జరగలేదని కేటీఆర్ పలు సార్లు చెప్పారన్నారు.గ్రీన్ కో కంపెనీకి ప్రభుత్వం నుంచి ఎలాంటి సొమ్ము వెళ్లలేదని,రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేసును పెడుతున్నారని కేటీఆర్ చెప్పారని గుర్తు చేశారు.విచారణను ఎదుర్కోవడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు.రానున్న రోజుల్లో భారాస నేతలపై కేసులను మరిన్ని పెట్టినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేసులు పెట్టి వేధింపులకు గురి చేసేలా కుట్రలు పన్నుతున్నారని రవీందర్ యాదవ్ మండిపడ్డారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అడిగినందుకే జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కేసులతో ఇబ్బందులు పెట్టే వ్యవహారాలను చేస్తుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు.రేవంత్ ప్రభుత్వంపై జనం తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. భారాస కార్యకర్తలు అధైర్య పడొద్దని,పోరాటానికి సిద్ధంగా ఉండాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# స్వర్ణోత్సవ మహాసభలకు కృత్తి వెన్ను ప్రతినిధులు




**కృత్తివెన్ను,జనవరి 7 (వార్తాప్రభ) :** యూటీఎఫ్ 17 వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలకు కృత్తివెన్ను మండలం నుండి పలువురు నాయకులు హాజరైనారు.యూటీఎఫ్ జిల్లా నాయకులు కొప్పినీడి సూర్య ప్రకాష్ జిల్లా కార్యదర్శి పద్మాంజలి మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, సుబ్రహ్మణ్యం ,సైకం ఆదినారాయణ,వీరంకి శ్రీనివాసరావు చందు రంగనాయకులు పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సేవకు స్ఫూర్తి లయనిజం

**- మాజీ గవర్నర్ వీరమాచనేని రామబ్రహ్మం**




**హనుమాన్ జంక్షన్, జనవరి 7 (వార్తాప్రభ) :** లయనిజం స్ఫూర్తితోనే సమాజాభివృద్ధికి సేవలందిస్తున్నామని లయన్స్ మాజీ గవర్నర్ వీరమాచనేని రామబ్రహ్మం అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆవరణలో ధర్మపత్ని వీరమాచనేని సుశీల జ్ఞాపకార్థం మంగళవారం వివిధ సేవా కార్యక్రమాలకు విరాళాలు అందజేశారు. ఆదిత్య బధిరుల పాఠశాల, ఆశాజ్యోతి దివ్యాంగ పాఠశాల విద్యార్థుల మౌలిక వసతులు కల్పనకు చెరొక 5వేల రూపాయలు, పొనుకుమాడు ఎంపీపీ స్కూల్ అభివృద్ధికి 5వేల విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా కార్యవర్గ సభ్యులు నందిగం స్వామి, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, క్లబ్ కార్యదర్శి తమిరి రమేష్, ఉపాధ్యక్షుడు అక్కినేని రాఘవేంద్రరావు, వీరమాచనేని ఉమామహేశ్వరరావు ఆదిత్య ప్రిన్సిపాల్ ఆకుల వెంకటరమణ, ఆశాజ్యోతి నిర్వాహకుడు మరీదు వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాట్రేనిపాడు కో-ఆపరేటివ్ త్రీ మాన్ కమిటీ సభ్యుడిగా బొమ్మ కంటి శ్యామలరావు నియామకం



**నూజివీడు,జనవరి 7 (వార్తాప్రభ) :** నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరు మండలం, కాట్రేనిపాడు కో-ఆపరేటివ్ సొసైటీ త్రీ మ్యాన్ కమిటీ సభ్యుల నియామకం జరిగింది. వారిలో కాట్రేనిపాడు గ్రామానికి చెందిన బొమ్మకంటి శ్యామలరావును అధికారులు నియమించారు. ఈ సందర్భంగా బొమ్మకంటి శ్యామల రావును టిడిపి నాయకులు దేవరపల్లి సురేష్, రాపర్ల ప్రతాప్, గ్రామ టిడిపి నాయకులు అభినందించారు.

డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విజయ కుమారి ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ విజయలక్ష్మి , జ్యోతిశ్వరి , బేబీ రాణి , ప్రశాంతి , సుబ్రహ్మణ్యం , రాణి , ఉమామహేశ్వరి, బుజ్జి, లీల తదితరులు పాల్గొనడం జరిగింది **-విజయవాడ,జనవరి 7 (వార్తాప్రభ) :**



# ప్రజలకు, ప్రభుత్వానికి వారధి గా వార్తాప్రభ



**హనుమాన్ జంక్షన్,జనవరి 7 (వార్తాప్రభ) :** వార్తా ప్రభ దిన పత్రిక అనుక్షణం ప్రజాహితం కోసం కృషి చేస్తుందని శ్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ పేర్కొన్నారు.. మంగళవారం హనుమాన్ జంక్షన్ లో వార్తాప్రభ నూతన సంవత్సర క్యాలెండర్ ను సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తా ప్రభ దినపత్రిక ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తుందన్నారు.పత్రికల ప్రాథమిక లక్ష్యం ప్రజల ప్రయోజనమేనని, ఆ దిశగా వార్తా ప్రభ వంద శాతం పని చేస్తుందన్నారు.ఇదే ఒరవడి కొనసాగిస్తూ మున్ముందు మరింతగా ప్రజా విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.బాపులపాడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టీవీ నాగేశ్వరరావు, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు అక్కినేని రాఘవేంద్రరావు,టీడీపీ నాయకులు వీరమాచినేని బుజ్జి, గొట్టాపు వాసు, లయన్స్ గ్లోబల్ క్లబ్ అధ్యక్షుడు తాడి రంగారావు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలనుకునే.. కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతు తెలపాలి

● పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉమ్మడి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్

● పట్టబద్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్.. గుడివాడ కూటమి నాయకత్వం..

● ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజార్టీని గుడివాడ నుంచి అందిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** సమస్యల తోరణాలతో రాష్ట్రాన్ని అందుకున్న కూటమి ప్రభుత్వం.. ప్రజల మంచి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం మొక్కవోని ధైర్యంతో పని చేస్తుందని.. మంచి నాయకత్వానికి పట్టభద్రులందరూ మద్దతుగా నిలవాలని కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్రుల కూటమి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని జి.వి.పూర్ణ చంద్రరావు కమ్యూనిటీ హాల్లో గుడివాడ నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయ సమావేశాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కూటమి పార్టీల ఉమ్మడి గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఆలపాటి రాజా మాట్లాడుతూ.. కురుక్షేత్రాన్ని తలపించేలా జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మోడీ ఆశీస్సులతో కథనరంగంలోకి దిగిన కూటమి పార్టీలకు ప్రజలు అపూర్వ విజయం అందించారన్నారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం కూటమి నాయకత్వం కష్టపడుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలనుకునే కూటమి నాయకత్వానికి పట్టభద్రులందరూ బాధ్యతతో ఆలోచించి మద్దతు తెలపాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడలో ఏ విధంగా రికార్డు మెజార్టీతో విజయం సాదించామో.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ అంతకుమించిన రికార్డు మెజార్టీ ఓట్లు గుడివాడ నుంచి వచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినప్పుడు న్యాయవాదిగా పార్టీ శ్రేణులకు అండగా ఆలపాటి రాజా అందించిన సహకారం ఎనలేనిదని ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. అలాంటి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అఖండ మెజారిటీతో విజయం సాధించేలా తామంత కృషి చేస్తామని రావి పేర్కొన్నారు. ఆలపాటి రాజలాంటి సమర్థుడిని శాసన మండలికి పంపాల్సిన అవశ్యకత ఉందని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. జనసేనకు తన సీటు త్యాగం చేసిన ఆలపాటి విజయాన్ని మా విజయంగా భావించి.. ఆయన విజయంలో తామంతా భాగస్వామ్యం అవుతామని గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. ఆలపాటి రాజా విజయం నల్లేరుపై నడక అయినప్పటికీ.. పోలింగ్ ఎక్కువగా జరిగి అత్యధిక మెజారిటీతో ఆయన గెలుపొందేలా కూటమి శ్రేణులందరు కృషి చేస్తామని కృష్ణ జిల్లా బిజెపి అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజబాబు పేర్కొన్నారు. ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జీ, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ఎపి కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మాజ్జాడ నాగరాజు, జిల్లా టిడిపి నాయకులు సందు పవన్, పెద్ద సంఖ్యలో పట్టబద్రులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# సిబిసిఎన్ సి సేవల వ్యాప్తికి సహకరిస్తా

● కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** కాకినాడ విద్య, వైద్య, ఆధ్యాత్మిక రంగాల్లో కోట్ల మందికి సేవలు అందించిన సిబిసిఎన్ సి (నార్త్ బాప్టిస్ట్ సర్కార్ అసోసియేషన్) ఆవిర్భవించి 77 వసంతాలు పూర్తి చేసుకోవడం సామాన్య విషయం కాదని ఇటువంటి అసోసియేషన్ ను సమర్ధ వంతంగా నిర్వహించడానికి సత్తా కలిగిన వ్యక్తులు బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని సేవలు అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. మంగళవారం సిబిసిఎన్ సి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏడున్నర దశాబ్దాలుగా విద్య , వైద్యం, ఆధ్యాత్మిక ,సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సిబిసిఎన్ సి సమాజంలో పేద మధ్యతరగతి వర్గానికి గణనీయమైన సేవలందించిందని, అలాంటి సంస్థని అందరూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదన్నారు. ఈ నేపథ్యంలో కొత్త పాలక వర్గాన్ని ఆయన అభినందించారు. చైర్మన్గా ముత్తా బత్తుల రత్నకుమార్.ఎన్నికల కన్వీనర్ ముత్తాబత్తుల వెర్రియ్య (థామస్ గాబ్రియేల్), కె. సుకుమార్,పి.రత్నం రాజు,బి.బాలరాజు,కృష్ణ విజయబాబులు నూతన పాలక వర్గంలో కీలక భూమిక పోషించనున్నారు.

# కళింగ జాతి అభ్యున్నతికి నావంతు కృషిచేస్తా.. మజ్జాడ నాగరాజు

● అట్టహాసంగా కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం..

● మజ్జాడను సత్కరించిన కార్పొరేషన్ డైరెక్టర్లు, కళింగ ప్రముఖులు..





**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** విజయవాడ గొల్లపూడిలోని బీసీ సమాఖ భవన్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. కార్పోరేషన్ చైర్మన్ రోసంగి కృష్ణంనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణానికి చెందిన మజ్జాడ ఇతర డైరెక్టర్లతో పాటు ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మజ్జాడ మాట్లాడుతూ వెనుకబడిన కళింగ జాతి అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తానని, ఆర్థికంగా, సామజికంగా అన్ని రంగాల్లో కళింగులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలనీ పేర్కొన్నారు. తదనంతరం కమిటీ సభ్యులు అందరూ మజ్జాడను ఘనం గా సత్కరించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామ హేశ్వరరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త కూన పాల్గుణరావు, నిమ్మా విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినేని నారాయణమూర్తి మరియు కళింగ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరుకల్లా గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు పూర్తి.. ఎమ్మెల్యే రాము

● రూ.23కోట్లతో జరుగుతున్న రోడ్ల నిర్మాణాలపై సమీక్షించిన ఎమ్మెల్యే..



**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులు జనవరి నెలాకరు కల్లా పూర్తి అవుతాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులపై.. గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో.. పంచాయతీరాజ్ శాఖ అధికారులతో, ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం సమీక్షించారు. ఈ సందర్భంగా రోడ్ల అభివృద్ధి మరియు నిర్మాణ పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. జరుగుతున్న నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ప్రధానంగా డోకిపర్రు -నిడమోలు రహదారి నిర్మాణం ఆలస్యంపై జిల్లా కలెక్టర్ బాలాజీ తో ఎమ్మెల్యే రాము ఫోన్లో మాట్లాడారు. నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు.. ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్యాలకు అనుగుణంగానే నియోజకవర్గంలో సీసీ రోడ్లు మరియు బీటీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలియచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 23 కోట్ల నిధులతో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. అలాగే అనేక గ్రామాల్లోని ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్చివేత పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. సమీక్ష కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డీఈ బి.రవికుమార్, ఏఈలు వల్లభనేని సూరిబాబు, జె. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఏపి ఎమ్మార్పీస్ గుడివాడ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఆర్డీఓకు మెమోరాండం..



**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** గుడివాడ -ఆర్డిఓ ఆఫీసు నందు ఏపీ ఎమ్మార్పీస్ మాదిగ గుడివాడ నియోజకవర్గ పెద్దలు ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో జరుగుతున్న కుల గణన పై అభ్యంతరాలను, మరియు కొన్ని గ్రామాలలో మాదిగ కులస్తులను మాల సామాజిక వర్గానికి చెందిన వారికి లెక్కిస్తున్నారని అభ్యంతరాలు తెలియజేశారు. గుడివాడ పట్టణంలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, మాదిగ జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాతి బిడ్డలైన కంచర్ల సుధాకర్, వెంపటి సైమన్, కె.జె. విక్టర్ పాల్, కలపాల బాబురావు, పసలాది శేఖర్, మామిళ్ళ విలీషా, తాళ్లూరి ప్రశాంత్, అద్దంకి మాణిక్యాలరావు, అప్పికట్ల స్మిత్, వెంట్రప్రగడ ప్రకాష్ బాబు, ఇమ్మానుయేలు, అద్దంకి కమల, మరియ బాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# అపార్థానికి గురైన కవి ఆలూరి బైరాగి

● సాహితీవేత్త ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ● విజయవాడ పుస్తక మహెూత్సవంలో ఘనంగా ఆలూరి బైరాగి శతజయంతి సభ



**విజయవాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** ప్రజలకు అర్థమయినదానికన్నా అపార్థానికి గురైన కవి ఆలూరి బైరాగి అని సాహితీవేత్త, పద్మభూషణ్ , ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు . బైరాగిని సరిగ్గా అర్థంచేసుకోక నిరాశావాది, అరాచకవాది అని చిత్రీకరించారన్నారు. 35వ విజయవాడ పుస్తక మహెూత్సవం ఆరవరోజు మంగళవారం రామోజీరావు సాహిత్యవేదిక మీద కవి ఆలూరి బైరాగి శతజయంతి సభ నిర్వహించారు. ఆచార్య యార్లగడ్డ ప్రధానవక్తగా మాట్లాడుతూ కవిత్వాన్నే శ్వాసగా జీవించిన బైరాగి తనదైన వ్యక్తీకరణ, పదవిన్యాసంతోబాటు చిక్కనైన మానవత్వ భావాలూ, సామాజిక స్పృహతో తెలుగు సాహితీ ప్రేమికుల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. ఆ రోజుల్లోనే పర్యావరణ స్పృహ కనబరిచారన్నారు. నేటి యువత తప్పనిసరిగా బైరాగి కవిత్వాన్ని చదవాలని సూచించారు. బైరాగి కవిత్వాన్ని పునఃముద్రణ చేస్తామన్నారు. సభకు అధ్యక్షత వహించిన బండ్ల మాధవరావు మాట్లాడుతూ పాఠకుల హృదయాల్లో నిలిచిపోయే పదచిత్రాల సృష్టికర్తగా ఆలూరి బైరాగి గుర్తుండి పోతారన్నారు. బాలల పత్రిక చందమామ హిందీ సంచికకు కొంతకాలం పాటు సంపాదకులుగా వ్యవహరించారన్నారు. పిల్లల పత్రికల్లో పిల్లలకు అర్థమయ్యే సులువైన భాషలో రాసారని వివరించారు. జీవితాంతం కవిత్వం రాయడమే ప్రధాన వ్యాపకంగా జీవించాడని చెప్పారు. బైరాగి మరణానంతరం సంపుటీకరించిన ఆయన కవిత్వ సంకలనం 'ఆగమగీతి'కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిందన్నారు. బైరాగి వెళ్లిపోయినా ఆయన కవిత్వ సౌరభాలు పాఠకుల హృదయాలను విడిచిపోవన్నారు. గుమ్మా సాంబశివరావు తదితరులుకార్యక్రమంలో పాల్గొన్నారు.

# కృత్రిమ ఎరువులు వాడటం ద్వారా భూమిలో సేంద్రియ కర్బనం పెంచుకోవచ్చు- విజయకుమారి





**మైలవరం,జనవరి 7 (వార్తాప్రభ) :** కృత్రిమ ఎరువులు వాడటం ద్వారా భూమిలో సేంద్రియ కర్బనం పెంచుకోవచ్చు అని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ అధికారి డి ఎం ఎఫ్ విజయ కుమారి అన్నారు. మైలవరం మండలం లోని పుల్లూరు గ్రామంలో కె.సంధ్యారాణి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కారక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమారి పాల్గన్నారు.ముందుగా ఆమె రైతులతో కలిసి మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయి లో పరిశీలించారు. విజయ కుమారి మాట్లాడుతూ రైతులు వరి పంట కోసిన తర్వాత రబీ పంట వేయకపోతే భూమి ని ఏదో ఒక పంటతో ఎప్పుడూ కప్పిఉంచాలని తద్వారా భూమిలో సేంద్రియ కర్బనం పెంచుకోవచ్చని తెలిపారు.పురుగు మందులతో పాటు వేప సంబంధ మందులు కలిపి వాడినట్లయితే పురుగుమందుల వాడకం తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రత్తిలో గులాబిరంగు పురుగు నివారణ కు సమగ్ర పురుగుల యాజమాన్యం పాటించాలని రైతులకు వివరించారు. పొందుగల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. తక్కువ పొలంలో పలుపంటలు పండించి ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు.అనంతరం మైలవరం మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ఆగ్రి లాబ్స్ ను తనిఖీచేసి సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు గ్రామ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి, వి ఏ ఏ,ఏఈవొ లు, రైతులు పాల్గొన్నారు.

# విజయవంతమైన గుడివాడ "జాబ్ మేళా"..



**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్డిసి), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్ మరియు ప్రభుత్వ ఐటిఐ కళాశాల, గుడివాడ సంయుక్త అధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను మంగళవారం నాడు గుడివాడ లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. నరేష్ కుమార్ మరియు గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి లు సంయుక్తంగా తెలియజేసారు. ఈ జాబ్ మేళా లో టాటా క్యాపిటల్ లిమిటెడ్ మరియు మోహన్ స్పిన్ టెక్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారని వారు తెలిపారు. మొత్తంగా 29 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 05 మంది ఎంపిక అయ్యరు 02 షార్ట్ లిస్టు అయ్యారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల టి.ఓ జయరాం, ఆనంద్ వేణుగోపాల్, చారి, కళాశాల సూపర్డెంట్ శ్రీనివాస రావు, ఎపిఎస్ఎస్డిసి సంస్థ సిబ్బంది ఎన్.నాగాంజనేయులు, పి.శేషు బాబు, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి..

● జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వినతిపత్రం



**శేరిలింగంపల్లి,జనవరి 7 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్,రాజీవ్ గృహకల్ప, గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ మరియు పలు కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం కొరకు,పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయమని కోరుతూ జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ని కోరిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.కార్పొరేటర్ జోనల్ కమీషనర్ తో మాట్లాడుతూ..డివిజన్ లోని పలు చోట్ల సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరి కొన్ని చోట్ల చాలా ఏళ్ల క్రితం వేసిన రోడ్లు దెబ్బతినడం సమస్య తీవ్రతరంగా ఉన్నందున ఆయా కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం అత్యంత అవసరం ఉందని వివరించారు.అందుకొరకు మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి,నిధుల మంజూరు కోరుతూ వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.వారితో పాటుగా డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ ఉన్నారు.

# సాంప్రదాయాల పరిరక్షణ అందరి బాధ్యత ఏఎన్నార్ కళాశాలలో బాలికలకు రంగవల్లుల పోటీలు..



**గుడివాడ,జనవరి 7 (వార్తాప్రభ) :** తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించి భావి తరాలకు అందించవలసిన భాద్యత అందరిపైన ఉన్నదని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు పేర్కొన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల (అటానమస్) లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉమెన్ డెవలప్ మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో బాలికలకు రంగ వల్లుల పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలకు జడ్జిలుగా యూనియన్ బ్యాంకు మేనేజర్ పి. జ్యోతి, మరియు బి. శ్రావణిలు వ్యవహరించారు. ఈ పోటీలలో ఫస్ట్ ఎం.సి.ఎ. విద్యార్థునులు ఓ.నాగ శివమణి, ఎం.నికితలు మొదటిస్థానం, సెకండ్ ఎం.బి.ఎ. జి.వాసంతి, వై. అనూషలు ద్వితీయ స్థానం, సెకండ్ ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ ఎం.మధులత, ఎ.ప్రమీల రాణి తృతీయ స్థానాన్ని సొంతం చేసుకొన్నారు. వీరితో పాటుగా 15 మంది విద్యార్థినులుకు కన్సొలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ శ్రీ యల్.ఆర్.కే. ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, మహిళా విభాగ చైర్ పర్సన్ డి. విమల కుమారి, సెక్రటరీ ఎ.భవాని, కోశాధికారి ఎన్.నాగలక్ష్మి, మహిళా విభాగ సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ నీ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, యరసాని నాగేశ్వరరావు యాదవ్,యాదవ కార్పోరేషన్ రాష్ట్ర డైరక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్, వారితో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు

-విజయవాడ,జనవరి 7 (వార్తాప్రభ) :

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నతంగా ఎదిగి సమాజసేవలో ముందుండాలి

### - బిజెపి నేత రవికుమార్ యాదవ్ పిలుపు



**శేరిలింగంపల్లి,జనవరి 7 (వార్తాప్రభ):**సమాజంలో ఎంతో మంది ధనవంతులు ఉన్నారు కానీ ఉదార భావంతో సేవ చేయాలనే సదుద్దేశంతో వారు సంపాదించే సంపాదనలో 5% శాతం సమాజ సేవకు ఖర్చు చేస్తే మన దేశం,రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర నాయకులు ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ తెలుపుతూ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా మంగళవారం మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబాపేట్ లోగల ప్రభుత్వ పాఠశాల,పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం పెంపొందించుకొని,క్రమశిక్షణ,పట్టుదలతో మా ట్రస్టు అందిస్తున్న స్టడీ మెటీరియల్ ను సద్వినియోగపరచుకున్నట్లయితే పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తారు,గొప్ప గొప్ప చదువులు చదివి భవిష్యత్తులో మీరు ఉన్నత స్థాయికి వెళ్లి సమాజానికి సేవ చేయాలంటూ విద్యార్థిని,విద్యార్థులు ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల గౌడ్,మాణిక్ రావు,రాజేష్ గౌడ్,లక్ష్మణ్ ముదిరాజ్,గుండె గణేష్ ముదిరాజ్ ,రామకృష్ణారెడ్డి ,కిరణ్, రాము,సురేష్,మల్లేష్ రవికాంత్,మాన్యం,పవన్ యాదవ్,ముఖేష్ గౌడ్,అభిషేక్, మొదలగురు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కు అభిమానుల జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**శేరిలింగంపల్లి,జనవరి 7 (వార్తాప్రభ):**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎం.ఎల్.సీ శంబిపూర్ రాజు పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ డివిజన్ మక్త మహబూబాపేట్ కి చెందిన బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల నరేష్ (చిన్న),కాసాని శ్రీధర్ ముదిరాజ్ ఆయన నివాస గృహానికి భారీగా చేరుకొని కేక్ లు కట్ చేయించి,పుష్ప గుచ్ఛాలు అందజేసి,శాలువాతో సత్కరించి వారితోపాటు బి.ఆర్.ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండె రాజు ముదిరాజ్,నార్సింగ్,చందు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు



**నిజాంపేట్ జనవరి 7 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో కేకేఎం ఫేస్-1 నుంచి ఫేస్-5 వరకు రూ:1కోటి 20లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్ పనులను మంగళవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, కాసాని సుధాకర్, గాజుల సుజాత, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేదని,సీసీ రోడ్లు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు, అవకతవకలు జరిగితే సహించేది లేదని స్పష్టంగా కాంట్రాక్టర్కు చెప్పారు. ఈ కార్యక్రమం నాయకులు, మునిసిపల్ అధికారులు డీఈ వసంత, దాసయ్య, ఏఈ ప్రవీణ్, ఇంజినర్ శివ, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, సత్యం వ్యాలీ, సత్యం హైట్స్ , జయ దీపిక అపార్ట్మెంట్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత - డిప్యూటీ మేయర్



**నిజాంపేట్ జనవరి 7 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజిక వర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ వజ్ర పుష్పక్ రోడ్ లో పారిశుధ్య నిర్వహణలో ప్రతి సోమవారం కూరగాయల మార్కెట్ నిర్వహణ వలన పేరుకుపోయిన వ్యర్థాలను పారిశుధ్య కార్మికులకు చెప్పి తొలగించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని, మన చుట్టు ప్రక్కన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని,ఎప్పటికప్పుడు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తూ,కార్పొరేషన్ పరిధిలో రోడ్లు,పరిసరాలు,వివిధ సముదాయాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సుపర్వైజర్లకు,సిబ్బందికి సూచించారు. అదే విధంగా స్థానిక ప్రజలు నెలకొన్న రోడ్ ప్యాచ్ వర్క్ పనులు వంటి పలు సమస్యలు వివరించగా వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సుకృత రెడ్డి, సైట్ ఇంజనీర్ అరుణ్, ఫీల్డ్ ఇంజినర్ శివ, సూపర్వైజర్లు సురేష్, దశరథ్, సురేఖ, నర్సింగ్ రావు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్: జనవరి 7 (వార్తా ప్రభ ప్రతినిధి):** సింగరేణి సంస్థ గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించిన కొత్త క్యాలెండర్ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ సంస్థ విశిష్టతను మాత్రమే కాకుండా, ఉద్యోగుల శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందరితో పంచుకోవాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ప్రజా భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోకి విస్తరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సంస్థ ఆధ్వర్యంలో అనేక వినూత్న కార్యాచరణలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేవలం బొగ్గు ఉత్పత్తుల వరకు మాత్రమే పరిమితం కాకుండా సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ రంగం, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ తదితర రంగాల్లోకి విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంక్షేమాన్ని, గత ఏడాదిగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో క్యాలెండర్ను రూపొందించినట్లు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ డిప్యూటీ సీఎంకు వివరించారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగులందరికీ ఈ క్యాలెండర్ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి జీఎం కో ఆర్డినేషన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ ఎస్డి.ఎం.సుభానీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారుల త్యాగం గొప్పది - మందకృష్ణ మాదిగ

**● లక్ష డప్పులు వేల గొంతుల సభకు కళాకారుల పూర్తి మద్దతు : అనుముజు వెంకటేష్ ● ఎస్సీల ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలి : దరువు అంజన్న ● లక్ష డప్పులు వేల గొంతులై కదులుతాం : నకరికంటి కిరణ్**





**హైదరాబాద్ జనవరి 7 (వార్తాప్రభ) :** ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై చేపట్టిన లక్ష డప్పులు - వేల గొంతులు మహా ప్రదర్శనకు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల పూర్తి మద్దతు ఉంటుందని కొలు కళాకారులు హామీ ఇచ్చారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన లక్షల డప్పులు - వేల గొంతులు మద్దతు సభకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ విచ్చేశారు, ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ మాది ఉపకులాల గురించి జరుగుతున్న పోరాటం చివరి దశకు వచ్చిందని, కమిటీలన్ని అనుకూలంగా ఉన్న, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కానీ సోదరులు అడ్డుపడడం పద్ధతి కాదని సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మాదిగ జాతి చేస్తున్న ఈ ఉద్యమానికి కళాకారులు మద్దతు తెలుపడంహర్శించదగ్గ విషయమని అన్నారు, గత పది సంవత్సరాలుగా అనుమోజు వెంకటేష్ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా చేస్తున్న కళాకారుల ఉద్యమానికి తన మద్దతు పూర్తిగా ఉంటుందని మందకృష్ణ మాదిగ తెలియజేశారు, కళాకారుల హక్కుల సాధనకై ఉద్యోగాలు వచ్చేలా తాను సీఎంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు, ఉద్యమం అన్నప్పుడు చాలా రకాల పరిణామాలు ఉంటాయని వాటిని సర్దుకొని ముందుకు నడవాలని ఆయన హితువు పలికారు.

**కృష్ణన్న చేస్తున్న ఉద్యమానికి కళాకారుల మద్దతు** మాదిగ,మాదిగ ఉప కులాల హక్కుల సాధనకై చేస్తున్న ఉద్యమానికి కళాకారుల పూర్తి మద్దత్తు ఉంటుందని, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనువోజు వెంకటేశం అన్నారు. నిరుద్యోగ కళాకారులకు ఉద్యమానికి మంద కృష్ణ మద్దతూ ఉండాలని కోరారు.

**మందకృష్ణ ఒక వ్యక్తి కాదు, అయన ఒక శక్తి** మందకృష్ణ అన్న చేస్తున్న ఉద్యమం, ఏబీసీడీ వర్గీకరణ నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామీకమని, కనుక తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా అమలు చేయాలన్నారు. గత తెరాస ప్రభుత్వం కళాకారులకు అన్యాయం చేసిందని, కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు చేయాలన్నారు.

**లక్ష డప్పులు - వేల గొంతులై సాగుత్యాం** అణగారిన వర్గాల అభ్యున్నతికై కొనసాగుతున్న ఈ మహోద్యమానికి కృష్ణన్న వెంబడి సాగుతామణి, తమ కళాకారుల ఉద్యమానికి మద్దత్తు ఇస్తున్నందుకు ధన్యవాదములు అని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నకిరకంటి కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డా. పృథ్వీరాజ్ యాదవ్, వెంకటేష్ నేత, దండోరా కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు యన్. వై అశోక్,అంతడుపుల నాగరాజు, మిట్టపల్లి సురేందర్, దరువు ఎల్లన్న, నలిగంటి శరత్, పాటమ్మ రాంబాబు, మాట్లా తిరుపతి, చంద్రశేఖర్, మురళి, కళాకారుల సంఘం నేతలు, గణేష్, చిరంజీవి, సైదులు, రాచకొండ రమేష్, రమా, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న పేదవారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలి.

**● కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.**



**కూకట్ పల్లి, జనవరి7(వార్తాప్రభ):**ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పేదవారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలనీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ,రామకృష్ణ నగర్ లలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పాదయాత్ర చేసి ఇందిరమ్మ ఇండ్లు సర్వే,శానిటేషన్,శివరేజ్, ఎలక్ట్రికల్ పలు సమస్యలను మాధవరం రోజాదేవి రంగారావు ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అప్లై చేసుకున్న వారి పేర్లు ఇప్పుడు సర్వే చేసే డేటాలో చాలావరకు లేవని అన్నారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అప్లై చేసుకున్న వాళ్లందరికీ కూడా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే విధంగా చేయాలని చెప్పారు. అలాగే వాటర్ వాల్ దగ్గర లీకేజ్ అవుతుందని వీలైనంత తొందరగా మరమ్మత్తులు చేయించాలని సింగల్ ఫేస్ లైన్లో కొన్ని వీధులలో లేవని అక్కడ త్రీఫేస్ లైన్లు మార్చాలని, అధికారులకి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సి ఓ వి.ఆర్.కె పాపన్న గౌడ్ పాపా గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ పీరు నాయక్, జలమండలి మేనేజర్ ప్రియాంక, కాలనీల సభ్యులు అల్వాల్ గిరిబాబు, మాచర్ల భద్రయ్య, లింగయ్య, కృష్ణ, మల్లేష్ ,మధు, ప్రవీణ్, జగదీష్ గౌడ్, కిరణ్, రవి, నవీన్, రవీందర్ రావు,మోహన్ చారి,జగదీష్, మాధవి రెడ్డి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# రూ.140 కోట్లతో మంథని వద్ద గోదావరిపై నూతన బ్రిడ్జి- మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ,జనవరి 7 (వార్తాప్రభ)**మంథని నుంచి మంచిర్యాలను కలుపుతూ గోదావరి నదిపై రూ.140 కోట్లతో బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని, అదే విధంగా మంథనికి రింగ్ రొడ్డు నిర్మాణం వల్ల పట్టణ విస్తరణ పెరుగుతుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం నాడు మంథనిలో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ విషయం వెల్లడించారు. పట్టణ విస్తరణ జరిగితూ దేశ, విదేశాలలో స్థిర పడిన ప్రజలు సొంత గ్రామాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్ల అభివృద్ధి ద్వారా వాణిజ్య సదుపాయాలు మెరుగవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి పర్యటనలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ



హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తా

**కరీంనగర్, జనవరి 07 (వార్తాప్రభ):** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ స్టడీ మెటిరియల్ ను ఉచిత పంపిణీ చేస్తున్నామని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం భైంసా పట్టణంలో నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటిరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని, గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన రెండు నెలల పర్యటనలో అలా గ్రంథాలయాలకు వెళ్లడం జరిగిందని, చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రాలకు వచ్చి చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనము లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తన సొంత నిధులతో చాలాచోట్ల భోజన ఏర్పాట్లతో పాటు , చేర్ ప్యాడ్స్, వాటర్ కూలర్స్ , సింటెక్ ట్యాంకులు, కొన్నిచోట్ల అదనపు తరగతి గదులకు రేకులు వేయించానని గుర్తు చేశారు. నిరుద్యోగ నిర్మూలనకు పాటుపడతానని, ప్రతి ఒక్క పట్టభద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని తెలిపారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి,



**కీసర, నాగారం, జనవరి, 07:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డ్ సాయి సంజీవ నగర్ కాలనీ లో పంగా హరిబాబు ఆధ్వర్యంలో 1,30,000 రూపాయలతో నూతన సిసి రోడ్ పనులను ప్రారంభించిన ముఖ్యఅతిథి నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మరియు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడూర్ అశోక్ గౌడ్ గారు, కౌన్సిలర్ అన్నం రాజ్ సుమిత్ర సురేష్, మరియు కాలనీ నాయకులు, శ్రీశైలం యాదవ్, మధు, రమేష్ నాయక్, రాజు నాయక్, కాలనీ అధ్యక్షుడు విజయ్, మరియు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జనం సాక్షి దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన బిజెపి యువనాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి,



**కీసర, నాగారం, జనవరి, 07:(వార్తా ప్రభ)** నూతన సంవత్సర 2025 జనం సాక్షి దిన పత్రిక క్యాలెండర్ను బిజెపి యువనాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి నాగారంలోని తన కార్యాలయంలో విలేఖరి పరుశురాం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన సమాజ స్థాపనలో మీడియా పాత్ర ఎంతో కీలకమని యువనయకులు రాహుల్ రెడ్డి అన్నారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా యువ నాయకులు వామన్ రావ్,ఆల సాయికిరన్ రెడ్డి,అన్నంరాజ్ సాయికిరణ్,శివ యాదవ్, తదితరు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ సముదాయాలలో మౌలిక వసతులను త్వరలోనే పూర్తిచేస్తాం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**పేట్ బషీరాబాద్ జనవరి 7 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ కి చెందిన "దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయ" లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద విద్యుత్ సౌకర్యంతో మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద ఇప్పటికే అనేక ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కూడా మౌలిక వసతులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్లూరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన - చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి,



**కీసర, నాగారం, జనవరి 07:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ పరిధి 16వ వార్డ్ ఈస్ట్ హనుమాన్ నగర్ కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులు 6లక్షలతో సి సి రోడ్డ పనుల నిర్మాణానికి చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ బాదనపురం శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.